కర్నూలు | నంద్యాల

వార్త

4 ఏప్రిల్, 2025 శుక్రవారం పేజీలు 4

## మానసిక వైకల్యం తొలగించడమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయం : జిల్లా కలెక్టరు

**నంద్యాల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** అటిజం(సాధారణ పిల్లలలా లేకపోవడం) ఎడిహెచ్డి, మోటార్ స్కిల్స ఆలస్యం వంటి సమస్యలు ఉన్న పిల్లలు డిఐసి సెంటరు ద్వారా సాధారణ జీవితానికి చేరుకుని, శారీరకంగ మానసికంగా అభివృద్ధి చెందుతున్నారని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అన్నారు. నంద్యాల పట్టణంలోని సర్వజన వైద్యశాలలో అటిజం సెంటర్‌ను గురువారం కలెక్టరు సందర్శించి పిల్లల ఎదుగుదలను సమీక్షించారు. ఈ సందర్భంగ కలెక్టరు మాట్లాడుతూ అటిజం సంబంధిత వైకల్యాలపై ప్రత్యేక శిక్షణ, సరైన మార్గదర్శకత్వం ఉంటే ఈ పిల్లలు సాధారణ జీవనానికి దగ్గరయ్యే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. అటిజం కలిగిన పిల్లలకు స్పీచ్‌థెరపీ, బిహేవియర్ మోడిఫికేసన్, ఫిజియోథెరపి వంటి సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటుదని తెలిపారు. డిఐసి సెంటరు ద్వారా శిక్షణ పొందుతూ శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందుతున్నారన్నారు. ప్రత్యేక శిక్షణ, స్పీచ్ థెరపి, బిహేవియర్ మోడిఫికేషన్, ఫిజియోథెరపి వంటి విదానాల ద్వారా వీరు సామాజికంగా మేలిమి మార్పులు సాధించారన్నారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందిన చాలామంది పిల్లలు స్కూల్‌లకు వెళ్లే స్థాయికి చేరుకున్నారన్నారు. స్వతంత్ర జీవన నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడం, ఇతరులతో మెలగడం వంటి అనేక అంశాలలో పురోగతి సాధించారు. డిఐసి సెంటరులో అందిస్తున్న సేవల వల్ల ఈ ప్రత్యేక అవసరాలున్న పిల్లలు విశ్వాసంతో ముందుకు సాగుతారని విజయగాథలు నిరూపిస్తున్నాయని కలెక్టరు తెలిపారు. విభిన్న ప్రతిభావంతులకు ఎన్టీఆర్ భరోసా పథకం పెన్షన్ నంద్యాల



జిల్లాలో 3.16లక్షల మందికి ప్రతినెల రూ.93కోట్లు వెచ్చిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో విబిన్న ప్రతిభావంతులు 2,500 మందికి పెన్షన్ అందుతున్నదన్నారు. పెన్షన్‌దారుల రీ-వెరిఫికేషన్ ప్రకియ కొనసాగుతున్నదని ప్రతి రోజు 300మందిని వెరిపై చేసి డేటా అప్లోడ్ చేస్తున్నట్లు వివరించారు. ఎండ తీవ్రత పెరిగిన దృష్ట్యా రీ-వెరిఫికేషన్ కోసం వచ్చే వారికి తాగునీరు, చలువపందిళ్లు ఏర్పాటుచేయాలని అధికారులను కలెక్టరు ఆదేశించారు.

## జాతీయరహదారుల కూడళ్లలో అండర్‌పాస్‌లు.. క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలి

**– కేంద్రమంత్రి నితిన్‌గడ్కరిని కోరిన ఎంపి బైరెడ్డిశబరి**


**నంద్యాల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త ప్రతినిధి**

జాతీయరహదారుల కూడళ్లలో అండర్‌పాస్‌లు, క్రాసింగ్‌లు ఏర్పాటుచేస్తూ నల్లమల ఆరణ్యంలో రహదారి పనులు వేగవంతం చేయాలని కేంద్రమంత్రి నితిన్‌గడ్కరిని నంద్యాల ఎంపి బైరెడ్డిశబరి కోరారు. కర్నూలు నుంచి రాజధాని అమరావతికి చేరుకునేందుకు కీలకమైన కర్నూలు-దొరా ్నల 131కిలోమీటర్ల దూరం 340సి జాతీయరహదారిని నాలుగు వరుసలుగా విస్తరణచేసే పనులు సాగుతున్నాయని, శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు నుంచి ప్రకాశం జిల్లా దొర్నాల మద్యలోని నల్లమల ఆరణ్యంలో ఘాట్‌రోడ్డు పనులు వేగవంతం చేయాలని నంద్యాల ఎంపి, లోకసభ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ బైరెడ్డి శబరి కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరిని కోరారు. గురువారం ఢిల్లీలోని జాతీయరహదారుల కేంద్రమంత్రి కార్యాలయంలో కేంద్రమంత్రి నితిన్‌గడ్కరికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లాలో నిర్మాణం చేయాల్సిన జాతీయరహదారుల వల్ల రైతులు, సమీప గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎంపి వివరించారు. నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గంలో 340సి కర్నూలు-దొర్నాల హైవేల కూడలిలో ఉన్న అండర్‌పాస్‌లు, క్రాసింగ్‌లను ఆమె కేంద్రమంత్రి దృష్టికి తెచ్చారు.



# విద్యాశాఖలో.. కీచకాధికారి..!

- కార్యాలయంలో పలువురు మహిళా ఉద్యోగులకు వేధింపులు
- చెప్పుతో సమాధానం చెప్పబోయిన మహిళా ఉద్యోగి
- గతంలో పనిచేసిన చోట కూడా ఆయనది అదే తీరు
- ఫిర్యాదు చేసేందుకు జంకుతున్న బాధిత మహిళలు







**జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఓ కీచక అధికారి తిష్ట వేశాడు... ఒకరు.. ఇద్దరు.. అని కాకుండా కార్యాలయంలో పలువురు మహిళా ఉద్యోగులను వేధిస్తున్నాడు. అతను వేధించడం.. అది వివాదంగా మారడం .. తోటి ఉద్యోగులు సర్ది చెప్పడం.. చివరకు ఏమి లేదన్న చందంగా గప్ చుప్ గా ఉండిపోవడం.. అక్కడ తరచుగా జరుగుతున్న విషయం. తాజాగా ఓ మహిళా ఉద్యోగి సదరు కీచకుడి వేధింపులు భరించలేక... చెప్పుతో సమాధానం చెప్పబోయింది. ఆ వివాదాన్ని సైతం తోటి ఉద్యోగులు సర్దిపుచ్చారు. ఇలా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మహిళలపై వేధింపులు అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం. తాజాగా మహిళా ఉద్యోగులపై వేధింపులను అరికడతామని.. మహిళా దినోత్సవం రోజు జిల్లా ఉన్నతాధికారులు హడావిడి చేసిన విషయం గుర్తుందా.. మరిప్పుడు ఏమంటారు...**

**కర్నూలు, ఏప్రిల్ 03, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు రక్షణ లేకుండా పోయింది. సదరు కార్యాలయంలో పనిచేసే పలువురు మహిళలను అక్కడ పనిచేస్తున్న ఒక అధికారి తరచుగా వేధిస్తున్నట్లు సమాచారం. ఆ వేధింపులు భరించలేక మహిళలు లోలోన కుమిలిపోతున్నారు. అందుకు కారణం వివాదం వస్తే ఉద్యోగంలో ఎన్నో సమస్యలు వస్తాయి. కుటుంబ పోషణ ఇబ్బంది అవుతుందని భయం. వారి భయాన్ని ఆసరాగా తీసుకున్న అధికారి.. ఆయన చాంబర్లోకి ఒంటరిగా వచ్చిన కొందరు మహిళా ఉద్యోగులను వెటకారపు మాటలతో వేధిస్తున్నట్లు చెప్పుకుంటున్నారు. ఆయన వేధింపు మాటలలో ఒక విషయం ఇలా ఉంటుంది. తన ఇంట్లో ఎవరూ లేరని.. ఇంటికి వస్తే బిర్యానీ వండుకుని తిందాం అంటూ ఆఫర్ చేస్తాడట. ఎందుకు అంటే మరో వెటకారపు సమాధానం చెబుతాడు. అంతేగాక ఫైల్స్ మీద సంతకాలు ఒక్కసారి తో పెట్టేస్తే సరిపోయే పనికి.. ఫైల్స్ పెండింగ్ పెట్టి పదే..పదే.. సదరు మహిళా ఉద్యోగులను తన ఛాంబర్ కు వచ్చేలా చేస్తుంటాడు. ఆయన వద్దకు ఫైల్ తీసుకుని వెళ్లాలంటే మహిళా ఉద్యోగులు వణికిపోయే పరిస్థితి. పది రోజుల క్రితం ఓ మహిళా ఉద్యోగిని అలాగే బిర్యానీ తిందాం రమ్మని పిలిచారట. ఆమె సున్నితంగా తిరస్కరించింది. దీంతో అహం దెబ్బతిన్న సదరు కీచక అధికారి పదేపదే వేదించ సాగాడు. చివరకు సదరు బాధిత మహిళా ఉద్యోగి చెప్పు తీసుకొని సమాధానం చెప్పిందట..! ఇందులో అసలు విషయాలు స్పష్టంగా బయటకు రాలేదు. సదరు కీచక అధికారిని చెప్పుతో కొట్టింది అని కొందరు చెప్తుండగా.. లేదు చెప్పుతో కొట్టబోతే ఉద్యోగులు అడ్డుకున్నారని మరికొందరు చెబుతున్నారు. మొత్తానికి చెప్పు చేతికి తీసుకోవడం మాత్రం వాస్తవం అని తెలుస్తోంది. ఒక్క ఉద్యోగి మాత్రమే ధైర్యంగా సమాధానం చెప్పబోయింది. ఇతర ఉద్యోగినిలు అలాంటి ధైర్యం చేయలేక ఇబ్బంది పడుతున్నారు. అయితే మరో ఇద్దరు బాధిత ఉద్యోగినిలు చెప్పుతో సమాధానం చెప్పేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కాగా కొందరు కాంట్రాక్ట్ ఉద్యోగులు మరి భయపడిపోతున్నారు. అధికారితో గొడవ పడితే తమ ఉద్యోగాలు పోతాయని భయంతో మరింత నలిగిపోతున్నారు. ఇక్కడ ఇంకో విషయం...

• వివరాలు 2లో

## కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్

**-పలు రైల్వేప్రాజెక్టులపై కేంద్రమంత్రితో చర్చించిన టీజీ భరత్**

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్తః** కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ బుధవారం రాత్రి ఢిల్లీలో కలిశారు. ఈసందర ్భంగా కర్నూలు నుండి ముంబాయికి మరియు కర్నూలు నుండి విజయవాడకు కొత్త రైల్వే సర్వీసులను ప్రవేశపెట్టాలని కేంద్ర మంత్రిని కోరినట్లు టీజీ భరత్ తెలిపారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు కర్నూలు రాజధానిగా ఉన్న విషయాన్ని గుర్తుచేస్తు ఈప్రాంతాన్ని రైల్వేపరంగా అభివృద్ధి చేసేందుకు కృషిచేయాలని విన్నవించారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో ఎన్నో పరిశ్రమలు రానున్నట్లు కేంద్రమంత్రికి విన్నవించారు. భవిష్యత్తులో ప్రధాన పారిశ్రామిక కేంద్రంగా ఓర్వకల్లు మారబోతుందన్నారు. ఈప్రాంతానికి దేశంలోని ప్రధాన నగరాలతో రైలు రాకపోకలు ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈప్రతిపాదనలపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించినట్లు టీజీ భరత్ తెలిపారు. ఈరైల్వే సౌకర్యాలపై తప్పకుండా పరిశీలిస్తామని ఆయన చెప్పారన్నారు.



## కూటమి ప్రభుత్వంలో నైనా.. తల్లికి వందనం అందేనా..?

- గత వైసిపి ప్రభుత్వంలో అమ్మఒడికి అనర్హులుగా ఔట్‌సోర్సింగ్ పిల్లలు
- తల్లి వందనం కు అర్హులుగా చేయాలన్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

**మరో రెండు నెలల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం పథకాన్ని అర్హులైన వారందరికి ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించడంతో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్లో ఆశలు చిగురించాయి. గత వైసిపి ప్రభుత్వంలో ఒక్క ఏడాది మాత్రమే ఈ పతకమును ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మంజూరు చేసి ఆతరువాత ప్రభుత్వ ఉద్యోగులుగా చూపుతు స్వీపర్ స్థాయి మొదలు కొని అన్ని క్యాటగిరీలో ఉన్న ఉద్యోగ పిల్లలను అనర్హులుగా చేస్తు అమ్మఒడి పతకానికి దూరం చేసింది..**

**ఆలూరు,ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**

**కాంట్రాక్ట్ ఉద్యోగుల పిల్లలకు అమలు:** ప్రభుత్వ శాఖల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు అంతంత మాత్రమే..రూ.10 వేలు మొదలుకొని రూ,18 వేలకు మించి ఉండదు అటువంటి చిరుద్యోగులను కూడ ప్రభుత్వ ఉద్యోగులుగా చూపుతు అమ్మఒడి పతకానికి అనర్హులుగా చేశారు. అదే ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల పిల్లలకు అమ్మఒడి పతకం అమలు అవుతుండడంతో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మండి పడుతున్నారు. రూ.40 వేల జీతాలు తీసుకుంటున్న జూనియర్ లెక్చరర్లు, స్టాఫ్‌నర్సులు,కంప్యూటర్ ఆపరేటర్లు, పిఆర్‌టిలు ఇలా అన్ని విభాగాలలో కాంట్రాక్ట్ ఉద్యోగుల పిల్లల అమమ్మఒడి వర్తించడంపై ప్రభుత్వ తీరుపై ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు,...,

**ఆప్కాస్ పేరిట కోత:** ఆంధ్రప్రదేశ్ కార్పోరేషన్ మరియు ఔట్‌సోర్సింగ్ (ఆపాస్) ను ఏర్పాటు చేసిన వైసిపిఇ ప్రభుత్వం అనిఇన్ని శాఖల్లో ఉన్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను అందులోకి మార్పు చేసింది... ఫిఎఫ్‌ఎంఎస్ ద్వారా వేతనాలు చెల్లిస్తుండం తో గత ప్రభుత్వంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పిల్లలకు అమ్మఒడి పథకం కు అనర్హులుగా చేయడం వలన తీవ్ర ఆంధోళన చెందారు.... చాలీ చాలని వేతనాలతో జీవితాలు నెట్టుకొస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇలా సంక్షేమ పథకాలలో కొత విధించడంపై జగన్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు....ఉమ్మడి కర్నూలు జిల్లాలో 20 వేలకు పైగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు.

**కూటమి ప్రభుత్వంపై ఆశలు:** రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడంతో ఉద్యోగుల్లో ఆశలు చిగురించాయి. సి.యం.చంద్రబాబు అసెంబ్లీలో తల్లికి వందవనం పతకాన్ని మే నెలలో ప్రతి కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే చదువుకుంటు ఉంటే అంతమందికి తల్లికి వందనం పతకాన్ని అమలు చేస్తామని ప్రకటించడంతో ఈ ప్రభుత్వంలో నైనా మా పిల్లలు ఈ పతకానికి అర్హులుగా అవుతారనే ఆశాభావాన్ని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. ఆదిశగా.. ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు...

## కర్నూలులో.. మాజీ సీఎం వైయస్ జగన్

**: వైసీపీ నేత కుమార్తె వివాహ వేడుకకు హాజరు**

**కర్నూలు, ఏప్రిల్ 03, ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గురువారం కర్నూలు నగరానికి వచ్చారు. ఒక వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి కుమార్తె వివాహ వేడుకకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని వైసిపి నాయకులు జగన్ ను కలిశారు. వారి వారి నియోజకవర్గాలలో పార్టీ పరిస్థితి తో పాటు ప్రభుత్వ కార్యక్రమాల వివరాలు.. ఇతర విషయాలు ఆయనకు వివరించారు. కోడుమూరు వైఎస్సార్‌సీపీ నేత, కుడా మాజీ ఛైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకకు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ హాజరయ్యారు. కర్నూలు నగర శివారులలోని జిఆర్‌సీ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకలో నూతన వధూవరులు శ్రేయ, వివేకానంద విరూపాక్షలకు వివాహ శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. కాగా జగన్ ను చూసేందుకు జిల్లాలోని వైసిపి పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఫంక్షన్ హాల్ వద్దకు చేరుకున్నారు వారికి ఆయన అభివాదం తెలిపారు



## ఘనంగా శ్రీ చౌడేశ్వరిమాత.. జ్యోతి మహోత్సవం

**- జ్యోతి మహోత్సవానికి పోటెత్తిన భక్తజనం - రికార్డుస్థాయిలో జ్యోతుల ఊరేగింపు**



**బనగానపల్లె, ఏప్రిల్3, ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ కాశివిశాలాక్షి ప్రతిరూపమైన శ్రీ చౌడేశ్వరిమాత ఉగాది ఉత్సవాల్లో భాగంగా బుధవారం అర్ధరాత్రి ప్రారంభమైన జ్యోతి మహోత్సవం గురువారం ఉదయం జ్యోతులన్ని ఆలయం ఎదురుగా ఉన్నా అగ్ని గుండం ప్రవేశం అనంతరం అమ్మవారి సన్నిధికి చేరుకోవడంతో ముగిసింది. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ గురువారం ఉదయం నందవరం గ్రామానికి వచ్చి చెన్నకేశవ ఆలయం వద్ద నుండి జ్యోతిని తల పై పెట్టుకుని పాదయాత్రగా అమ్మవారి సన్నిధికి వెళ్లి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని మొక్కును చెల్లించుకున్నారు. ఇదిలా ఉండగా ఈ ఏడాది జ్యోతి ఉత్సవంలో పెద్ద సంఖ్యలో వెయ్యికి పైగా జ్యోతులు ఊరేగింపుగా రావడంతో నందవరం పురవీధులు జో ్యతి దీపోత్సవ కాంతులతో కనులపండువగా మారాయి. ఆలయ ఉపకమిషనర్ మరియు ముఖ్య కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డిల ఆధ్వ ర్యంలో ఈ జ్యోతి ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున శ్రీ విశ్వబ్రాహ్మణ భాస్కరయ్య అమ్మవారికి దిష్టి చుక్క పెట్టడం, అమ్మవారి ఆలయం ఎదురుగా నిప్పును రాజేయడం ద్వారా జ్యోతి ఉత్సవాలకు అంకురార్పణ జరిగింది. అనంతరం ఈవో కామేశ్వరమ్మ, ఆలయ కమిటీ వహికర్త రాజేశ్వరరావు గ్రామంలోని జ్యోతి మండపం వద్దకు వెళ్లి పూజలు నిర ్వహించి జ్యోతి ఊరేగింపు ఉత్సవాన్ని ప్రారంభించారు. ముందుగా సర్కార్ జ్యోతి బయలుదేరగా అమ్మవారికి మొక్కు చెల్లించేవారు గోధుమ పిండి, నెయ్యి ద్రవ్యాలతో జ్యోతిని తయారుచేసి వివిధ రకాలుగా అలంకరించి దానిని తల పై ఉంచుకుని వాద్య బృందాలు, మేళతాళాల మధ్య లయబద్ధంగా నృత్యం చేస్తూ భక్తి గీతలు ఆలపిస్తూ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. అర్ధరాత్రి 1.30గంటల నుంచి ఉదయం 11గంటల వరకు జ్యోతి ఉత్సవం కొనసాగింది. భకు ్తలు అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అగ్నిగుండంలోని నిప్పు కనికల పై నడిచి ఆ పై జ్యోతితో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ ఏడాది ఎప్పుడులేని విధంగా పెద్దఎత్తున జ్యోతి ఉత్సవం తిలకించేందుకు తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పూజలు, గర్భాలయ ప్రవేశాన్ని తాత్కాలికంగా రద్దుచేసి కేవలం అమ్మవారి దర్శనాన్ని మాత్రమే కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు వచ్చిన భక్తులకు తాగునీటి సౌకర్యం, నిమ్మకాయ జ్యూస్, మజ్జిగ, చలువ పందిళ్లు మరియు అన్ని రకాల సౌకర్యాలు కార్యనిర్వహణాధికారిణి కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ కుమార్‌రెడ్డిలు ఏర్పాటు చేయడం జరిగింది. జ్యోతి ఉత్సవంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా బనగానపల్లె సీఐలు ప్రవీణ్ కుమార్, మంజునాథరెడ్డి, నందివర్గం, బనగానపల్లె ఎస్ఐలు బి.టి.వెంకట సుబ్బయ్య, దుగ్గిరెడ్డిలు పెద్ద సంఖ్యలో పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. కార్యనిర్వహణాది ారిణి జి.కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో భక్తుల కోసం తాత్కాలిక వైద్య శిబిరం నిర్వహించారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ పెట్టెం గురుప్రసాద్ ఆధ్వర్యంలో తాత్కాలిక హుండీని లెక్కించగా రూ.4,21,438లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి జి.కామేశ్వరమ్మ తెలిపారు. ఈ మేరకు జ్యోతి ఉత్సవాలను విజయవంతం చేసినందుకు ప్రతి శాఖ అధికారికి, భక్తులకు ఆలయ ఈవో కామేశ్వరమ్మ, ఆలయర మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డిలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మోహన్, పాణ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయపంతంతో.. నలిగిన పేదబతుకులు..!

**- నిరుపయోగంగా 30 పడకల ఆసుపత్రి**
**- ప్రజావైద్యంపై సర్కారు చిన్నచూపు**

**ఆలూరు రూరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త** ఆంధ్రరాష్ట్రంలో రాజకీయాలు ఒక ఎత్తు అయితే ఆలూరు రాజకీయాల మరో ఎత్తు.ఇక్కడ ఉన్న పాలకులు ప్రజాసమస్యలు ఏ మాత్రం పట్టించుకోరు. కేవలం ఎన్నికల్లో గెలిచేందుకు మాత్రమే హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చడంలో విఫలమవుతున్నారని ప్రజల అంటున్నారు. అందుకు చక్కటి ఉదాహరణ ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.కోటి వ్యయంతో నిర్మించిన 30పడకల ఆసుపత్రి వైద్యసేవలు నేటికి అందుబాటులోనికి రాకపోవడమే ఇందుకు నిదర్శనం. గత ప్రభుత్వం సామాజిక ఆరోగ్యకేంద్రం పేరిట రాష్ట్రమంతా ప్రభుత్వ ఆసుపత్రులను ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేస్తూ వందలకోట్లతో నిర్మించింది. అందులో ఒకటి ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రి. అయితే ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడానికే పరిమితం అవుతున్నాయని గత ప్రభుత ్వం రూ.కోటి వ్యయంతో ప్రభుత్వాసుపత్రిని నిర్మిస్తే నేటివరకు ప్రారంభించకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు పార్కింగ్ స్థలంగా కనిపిస్తున్నది.

**సకాలంలో వైద్యక అందక ప్రాణాలు కోల్పోయి ఘటనలు:** ఆలూరు మండలంలోని ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు మెరుగైన వైద్యం కోసం ఆలూరు ప్రభుత్వాసుపత్రికి వస్తే సరైన సదుపాయాలులేక ప్రక్కన ఉన ్న కర్నాటక రాష్ట్రం బళ్ళారి, బెంగళూరు, ఇటు కర్నూలు, హైదరాబాద్‌కు తరలివెళ్లే వారు. కొన్ని సందర్భాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు చేరుకోలేక విలువైన ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చాలా ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆలూరు 30పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులోనికి తెచ్చేందుకు అధికార, ప్రతిపక్ష నాయకులు వారి రాజకీయ ఉనికి కోసం రాజకీయాలు చేస్తూ ప్రాణాలలో చెలగాట మాడుతున్నాని ప్రజల్లో చర్చ జరుగుతుంది. రాజకీయాలు ప్రక్కన బెట్టి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

**ప్రజల ప్రాణాలు కాపాడాలి:** రాజకీయాలకు అతీతంగా ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పాలకులు పనిచేయాలని రూ.కోటి వ్యయం చేసిన ఆసుపత్రి నిరూపయోగంగా ఉండటం బాధాకరమని, ప్రమాదాలు, ఇతర కారణాలతో పలువురు ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంపై జిల్లా కలెక్టరు, డిఎం అండ్‌హెచ్ఓ, జిల్లాపరిషత్‌లో తెలిపానని వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఆసుపత్రి సేవలను అందబాటులోనికి తెస్తామని ఆయన ప్రభాతవార్తకు తెలిపారు.





## పిడుగు పడి.. బాలుడు మృతి..!

**ఎమ్మిగనూరు రూరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త** పిడుగు పడి బోయరవి అనే 15 ఏళ్ల బాలుడు మృతి చెందాడు.. గురువారం మండల పరిధిలోని కందనాతి గ్రామానికి చెందిన బోయ రవి అనే బాలుడుగ్రామ సమీపంలోని పొలాల్లో పనిచేస్తున్నాడు.. అకస్మీకంగా వర్షం రావడంతో చెట్టు కిందికి వెళ్లాడు.. కాగా అక్కడే చెట్టుపై పిడుగు పడగా కింద ఉన్నరవి అనే బాలుడిపై పడింది.. దీంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందగా అక్కడే తలదాల్చుకున్న మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి..గాయపడిన వారిని వెంటనే ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు..బాలుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు బోరుగా విలపించారు..

(ఫైల్‌ఫోటో)



# విద్యాశాఖలో.. కీచకాధికారి..!

(మొదటి పేజీ తరువాయి ) :
సదరు అధికారి గతంలో పనిచేసిన కార్యాలయాలలో సైతం ఇలాంటి వివాదాలు వచ్చాయి. మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులపై వేధింపులకు సంబంధించి ఫిర్యాదులు చేయాలంటూ ఒక బాక్స్ పెట్టారు. అందులో జనరల్ ఆస్పత్రికి సంబంధించిన ఒక ఫిర్యాదు మాత్రమే వచ్చింది. కానీ వాస్తవంగా ఇక్కడ డీఈవో ఆఫీసు లాగా ఎన్నో ప్రభుత్వ కార్యాలయాలలో వేధింపులు జరుగుతూనే ఉన్నాయి. మరి అలాంటి బాధిత ఉద్యోగులు.. అధికారులు వేధిస్తున్నారని ఫిర్యాదు చేస్తే... సదరు ఫిర్యాదు చేసిన బాధిత మహిళ పరిస్థితి ఏమిటి అనే ప్రశ్న బహిరంగంగా వినిపిస్తోంది. తాజాగా డిఈఓ కార్యాలయంలో సదరు కీచక అధికారుల నుంచి వేధింపులకు గురవుతున్న కొందరు మహిళలు ఫిర్యాదు చేసేందుకు జంకుతున్నారు. అందుకు కారణం ఫిర్యాదు చేసిన తర్వాత మళ్లీ అదే అధికారి వద్ద పనిచేయాలి కదా. అప్పుడు ఎలాంటి వేధింపులుంటాయి. చివరకు తమ ఉద్యోగానికి కూడా ఇబ్బంది కలిగిస్తాడేమో అనే భయం ఉంది. ఆ భయం వాస్తవమే కదా.. ఎవరైనా తమపై ఫిర్యాదు చేస్తే తరువాత ఊరుకుంటారా... కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతారు కదా అనే ప్రశ్నలలో వాస్తవం ఉంది. మరి ఈ ప్రశ్నకు ఉన్నతాధికారులు సరైన సమాధానం చెప్పగలిగితే... ప్రభుత్వ కార్యాలయాలలో వేధింపులకు గురవుతున్న ఎందరో ఉద్యోగులు ధైర్యంగా బయటకు వచ్చి ఫిర్యాదు చేస్తారు. ఏది ఏమైనా తాజాగా డీఈవో కార్యాలయంలో వెలుగు చూసిన వేధింపుల వ్యవహారంలో ఉన్నతాధికారులు సరైన చర్యలు తీసుకుంటే ఇలాంటి వేధింపులకు అడ్డుకట్ట వేసిన వారవుతారు .

**డిఈఓ వివరణ :** డీఈఓ కార్యాలయంలో ఒక అధికారి మహిళా ఉద్యోగులను వేధిస్తున్నాడు అనే విషయంపై జిల్లా విద్యాశాఖాధికారి శ్యాముల్ పాల్ ను వివరణ కోరడం జరిగింది. ఈ విషయం తన దృష్టికి రాలేదని ఆయన అన్నారు. కార్యాలయంలో బహిరంగంగా జరిగిన వివాదమే అని చెప్పడంపై ఆయన స్పందించారు. విచారించి తగిన చర్యలు తీసుకుంటానని డిఈఓ వివరణ ఇచ్చారు

## రైతులు విశిష్టసంఖ్యను త్వరితగతిన పూర్తి చేయండి

– జిల్లా వ్యవసాయాధికారి మురళీక్రిష్ణ



**చాగలమర్రి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** మండలంలో రైతుల విశిష్టసంఖ్యను పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయాధికారి మురళీక్రిష్ణ కోరారు. గురువారం చాగలమర్రి 3వ రైతుసేవాకేంద్రం నందు మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ ఆధ్వర్యంలో గ్రామ వ్యవసాయ ప్రకృతి వ్యవసాయ సహాయకులతో సమీక్షా సమావేశం నిర్వమించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మండలంలో రైతు విశిష్ట సంఖ్య ఇప్పటికి 66శాతం మాత్రమే నమోదు అయిందన్నారు. రైతులకు పూర్తి అవగాహన కల్పించి రెండురోజులలో వందశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు విశిష్ట సంఖ్య వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే అన్నదాతసుఖీభవ, పిఎంకిసాన్, పంటబీమా, పంటలనష్టపరిహారం వంటి పథకాలు పొందాలంటే తప్పకుండ ప్రతి రైతు తమ పొలం కలిగిన రైతుసేవాకేంద్రమును సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. లేనట్లయితే పథకాలు వర్తించవన్నారు. రైతు విశిష్ట సంఖ్య ప్రాధాన్యతను తెలుసుకుని తప్పక నమోదు చేసుకోవాలని సంబంధిత రైతు సేవాకేంద్రం సిబ్బంది గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఆళ్లగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు రాంమోహన్‌రెడ్డి, ప్రకృతి వ్యవసాయ డిపిఎం నాగేంద్రరెడ్డి, వ్యవసాయ సంచాలకులు, ప్రకృతి వ్యవసాయ సంచాలకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన నూతన ఎపిఓ



**చాగలమర్రి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**
చాగలమర్రి మండలంలో జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం ఎపిఓగా విధులు నిర్వహిస్తున్న నిర్మలాదేవి కొలిమిగుండ్ల మండలానికి బదిలీ కాగా నందికొట్కూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న కాశీంసాహెబ్ గురువారం చాగలమర్రిఇ ఎపిఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు వలసల నివారణ కొరకు ఉపాధిహామీ పనులను సక్రమంగా జరిగేందుకు తన వంతు కృషిచేస్తానన్నారు. బదిలీపై వచ్చిన ఎపిఓ ఖాసీంవలి పిఓ రాజేంద్రప్రసాద్ ఆదేశాలమేరకు నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఆళ్లగడ్డ నుంచి టెక్నికల్ అసిస్టెంట్లు కలేశా, మాధవి బదిలీపై చాగలమర్రి టెక్నికల్ అసిస్టెంట్లుగా విధుల్లో చేరారు. చాగలమర్రి నుంచి నరసింహారెడ్డి రుద్రవరం మండలానికి బదిలీ అయ్యారు.

## కేబినెట్ సమావేశంలో పాల్గొన్న మంత్రి బిసి



**నంద్యాల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త ప్రతినిధి :**
వెలగపూడిలోని సచివాలయంలో రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో సహచరమంత్రులతో కలిసి రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి పాల్గొన్నారు.

## అడవి జంతువులకు నీటి సాసర్లు ఏర్పాటు



**చాగలమర్రి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**
అటవీజంతువులు గ్రామాల్లోకి ప్రవేశించ కుండ వేసవిని దృష్టిలో ఉంచుకుని అటవీప్రాంతాల్లో డి.వనిపెంట ఫారెస్ట్ అధికారి రామక్రిష్ణ ఆధ్వర్యంలో నీటిసాసర్లు ఏర్పాటుచేసి గురువారం నీటితో నింపారు. ఈ సందర్భంగా వనిపెంట ఫారెస్ట్ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ నంద్యాల అనురాగ్‌మీనా, రుద్రవరం సబ్‌డివిజన్ ఫారెస్టు అధికారి శ్రీనివాసులురెడ్డి, రుద్రవరం క్షేత్రాధికారి శ్రీపతినాయుడుల ఆదేశాలమనేరకు రుద్రవరం రేంజి, డి.వనిపెంట సెక్షన్ పరిధిలోని పెద్దవంగలి, డి.వనిపెంట, ముత్యాలపాడుతండా బీట్లలో సాసర్‌పిట్‌లను నీటితో నింపామన్నారు. దీని వలన వన్యప్రాణులు అడవుల నుంచి జనావాసంలోనికి రాకుండ ఉండటం, వేసవిలో నీటి ఎద్దడి వలన దాహార్తిని తీర్చేందుకు ఈ నీరు వన్యప్రాణులకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగలి ఫారెస్ట్ బీటు అధికారి బిఇ.నగేష్, డి.వనిపెంట బీట్ అధికారిజె.సుభాష్, ముత్యాలపాడు తండా జిటి అధికారి మదన్‌గోపాల్, ప్రొటెక్షన్‌వాచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మైనారీల వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకోవాలి..

– వక్ఫ్ 'సవరణ బిల్లు పూర్తిగా చట్ట విరుద్ధం..
– కోసిగిలో ముస్లీం మైనారీటీలు వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిరసనలు..



**కోసిగి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**
మైనారిటీల మనోభావాలను దెబ్బతీసే వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని, వక్ఫ్ చట్టాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని మంత్రాలయం నియోజకవర్గమై నారిటీ విభాగం అధ్యక్షులు కటికే షంశుద్దిన్ తెలిపారు..కేంద్రంలో ప్రకటించిన వక్ఫ్ బిల్లు సవరణ ఆమోదంపై గురువారం మండల కేంద్రమైన కోసిగిలోముస్లీం మైనారిటీలు వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సారసీపీ ఈ బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేయడంజరిగిందన్నారు.. మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి నాయకత్వంపై పూర్తి నమ్మకం ఉందని కాగా ఆర్టికల్ 14, 25, 26లను ఉల్లంఘించిసవరణ పేరుతో లోకసభలో తీర్మాణం చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు..ముఖ్యంగా వక్ఫ్ బోర్డు ఒక ధార్మిక సంస్థ అనే విషయంను మరిచి ఇలాఆమోదించడం సరియైన పద్ధతి కాదన్నారు..ఎన్నో మైనారిటీ సంస్థలు ఈ బిల్లు విషయంలో పలు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికి వారి ఆందోళననుపరిగణలోకి తీసుకోకపోవడం చూస్తే ముస్లీంల పట్ల టీడీపీ, జనసేన, బిజెపిలకు ఉన్న వ్యతిరేకత తెలుస్తోందనా న్నరు.. వక ్ఫ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయం తీసుకోవడం పట్ల ముస్లీంలు మనోభావాలు ఘోరంగా దెబ్బ తీస్తున్నారని తెలిపారు.. ఈ చర్యలకు రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపిలోని ముస్లీం సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు..ఈ కార్యక్రమంలో ముస్లీం వైఎస్సారసీపీనాయకులు రహీం, నూర్‌అహ్మద్, షక్ర్ అహ్మద్, నన్నెసాబ్, సోఫీరజాక్, ఖాదర్, షాకీల్, హాజీ, అన్వర్, ఎక్బాల్, షౌకత్, సుల్తాన్, రశీద్,తదితరులు పాల్గొన్నారు..

## హుసేనయ్య స్వామికి ప్రత్యేక ఫతేహాలు



**చాగలమర్రి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**
రేవనూరు గ్రామంలో వెలసిన హుసేనయ్య స్వామికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షులు ఎంఎస్.అన్సర్‌బాష, 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టినాగరాజు, 17వ వార్డు సభ్యులు అలంసావుగారిమౌలాలిలు గురువారం ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. రేవనూరు హుసేన్‌వలి దర్గాలో నిర్వహించిన చాగలమర్రి పట్టణంలోని పరుపుల హుసేన్‌వలి, రఫీ వారి కుమారు కేశఖండన కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అనిఫ్‌గఫార్, జల్సాగౌస్, టైలర్ ఖాదర్,తదితరులు పాల్గొన్నారు.

## 9న అంతరాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

**కొత్తపల్లె, ఏప్రిల్ 3, ప్రభాతవార్తః** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామ పెద్దలు కమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 9న అంతరాష్ట్రస్థాయి బండలాగుడు (6.6 పండ్లలోపు) పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు గురువారం తెలిపారు. ఈపోటీలో పాల్గొనేవారు బుధవారం ఉదయం 6.30 గంటలలోపు రూ.600 ప్రవేశ రుసుం చెల్లించి వారి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈపందెంలో గెలుపొందిన వృషభాలకు మొదటి బహుమతి రూ.40 వేలు, రెండవ బహుమతి రూ.30 వేలు, మూడవ బహుమతి రూ.20 వేలు, నాల్గవ బహుమతి రూ.15 వేలు, ఐదవ బహుమతి రూ.10 వేలు, అరవబహుమతి రూ.5 వేలు, 7వ బహుమతి రూ.3 వేలు, 8వ బహుమతి రూ.3 వేలు ఉంటాయని తెలిపారు. పూర్తి వివరాల కోసం 9885036724, 9052059489, నంబర్లను సంప్రదించాలన్నారు.

## వైభవంగా శ్రీశ్రీవీరభద్రస్వామి రథోత్సవం



**తుగ్గలి,ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అశేష భక్తజనుల మధ్య భద్రకాళీ సమేత శ్రీశ్రీవీరభద్రస్వామి రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గురువారం తెల్లవారు జామునుండి వేద పండితుల మంత్రోచ్చరణలతో భద్రకాళీ సమేత వీరభద్రస్వామిల వారిక ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పించారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తరించారు. సాయంత్రం అంగరంగ వైభవంగా అలంకరించిన రథంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులు రథంలో ఆశీనులై జయజయ ధ్వనుల మధ్య హహరహర మహాదేవ శంభో శంకర అంటూ భక్తుల శరణు ఘోష నడుమ దేవదేవుడు భద్రకాళీ సమేత భాజాభజంత్రీలతో పురవీధులగుండ ఊరేగింపుగా తిరుగుతూ భక్తులకు దర్శన మిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చిన్న పులికొండ, సర్పంచ్ రాములువిజయ్, ఎంపిటిసి మల్లికార్జునరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రథం చేయించిన దాత చక్రల వీరేష్, ప్రతాపనాయుడు గ్రామ పెద్దలు విజయ్‌భూపాల్‌రెడ్డి,పెదసని రామనాయుడు, ఫీల్డ్ అసిస్టెంట్ రవికుమార్, పంచాయితీ సెక్రటరీ గీత,వీఆర్వో తిమ్మయ్య పాల్గొన్నారు. గ్రామంలో ఎలాంటి సంఘటనలు జరగకుండా పత్తికొండ రూరల్ సి.ఐ.పులిశేఖర్,తుగ్గలి ఎస్సై కృష్ణమూర్తి పర్యవేక్షణలో గట్టి భంధోబస్తు నిర్వహించారు.

## ప్రకృతి వ్యవసాయంపై మండలస్థాయి సమావేశం

-ఖరీఫ్ కార్యచరణ ప్రణాళిక తయారుచేయండి -ఏవో పవన్ కుమార్



**వెలుగోడు, ఏప్రిల్ 3, ప్రభాతవార్తః** వెలుగోడు మండల స్థానిక ఐకెపి భవన్ నందు మండల వ్యవసాయ అధికారి పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై మండలస్థాయి సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రైతులు ప్రస్తుత వ్యవసాయంలో అధిక రసాయనిక ఎరువులు, పురుగుమందులు వినియోగిస్తున్నారని తద్వారా ఆహారధాన్యాలు, కూరగాయాలు మరియు భూమి విషపూరితం అవుతుందని మానవాళి ఆరోగ్యం ద్దెబ్బతింటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతివ్యవసాయం కొరకు నిధులు కేటాయించిందని తద్వారా గ్రామాల్లో రైతులు ప్రకృతి వ్యవసాయంపై అసక్తి చూపాలని ఏవో కోరారు. ఎంపీడిఓ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు తీసుకోవడం వల్ల ఆరోగ్యం పెంపొందించి నేల కాలుష్యం తగ్గించవచ్చని తెలిపారు. వెలుగోడు ఏపీఎం సుగుణ పాల్ మాట్లాడుతూ భూమిలేని నిరుపేద మహిళలు 365 రోజులు పెరటి తోటలు వేసుకోవాలని గ్రామస్థాయిలో ఖరీఫ్ కార్యచరణ ప్రణాళిక తయారుచేసుకోవడానికి గ్రామ సభలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం ఈశ్వరమ్మ, గోవిందయ్య అను రైతులు ప్రకృతి వ్యవసాయంలో పొందిన అధిక దిగుబడులు గురించి తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మహబూబ్‌బాషా, నాగేంద్ర, రైతు సేవా కేంద్రం సిబ్బంది అర్పత్ అప్సర్, స్వర్ణ, కెవికె శాస్త్రవేత్త భార్గవ్ మహిళా సమాఖ్య అధ్యక్షులు శాంతకుమారి, నాగరత్నమ్మ, వెలుగు వివోఏలు పాల్గొన్నారు.

## రోగులకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలి

**కొత్తపల్లె, ఏప్రిల్ 3, ప్రభాతవార్తః**
ఆరోగ్యకేంద్రాల్లో రోగులకు ఇబ్బందులు లేకుండా వైద్యసేవలు అందించాలని మలేరియా జోనల్ అధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. గురవారం ఆయన కొత్తపల్లె, ఎర్రమఠం, గోకవరం ఆరోగ్యకేంద్రాలను తనిఖీచేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. చికెన్ గున్యా, డెగ్యూ, మలేరియా కేసులు నమోదు కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్యులు, వైద్యసిబ్బంది రోగుల పట్ల అంకితభావంతో వైద్యసేవలు అందించాలని ఈతనిఖీల్లో వైద్యాధికారులు జబ్బీర్, హాకీమ్, రషీద్, దీపా, నాగవేణి, ఎంపిహెచ్ఈఓ నిత్య పూజారయ్య, వైద్యసిబ్బంది, సత్యం రెడ్డి, పలువురు వైద్యసిబ్బంది ఉన్నారు.

## పల్లశ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన బెంగళూరు కిషోర్



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**
గతనెలలో రాష్ట్ర ఐటిమంత్రి నారాలోకేష్ మంత్రాలయం పర్యటనలో ఆలూరు పట్టణంలో ప్రజలకు కావల్సిన రోడ్లు, తదితర వివరాలను బెంగళూరుకిషోర్ పల్లాశ్రీనివాస్‌కు అందజేశారు. ఇందులో భాగంగా ఊరిబయట కాకుండ ఊరిలో రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలూరును అభివృద్ధిపథంలో నడిపించాలని ఈ సందర్భంగా బెంగళూరుకిషోర్ కోరగా పల్లశ్రీనివాస్ సానుకూలంగా స్పందించి త్వరలో ప్రజాసమస్యలకు పరిష్కారం చూపిస్తామని భరోసా ఇచ్చారు.

## జాతీయస్థాయి క్రీడల్లో మోడల్ విద్యార్థులకు బంగారు పతకాలు



**ఆలూరు రూరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :**
నాగపూర్‌లో గతనెల 22నుంచి 26వరకు జరిగిన అండర్-13 సబ్ జూనియర్ ఫుట్‌బాల్ క్రీడల్లో ఆలూరు మోడల్‌స్కూల్ విద్యార్థులు బంగారు, కాంస్య పతకాలు సాధించారు. గురువారం స్థానిక మోడల్‌స్కూల్‌లో జాతీయస్థాయిలో బంగారు పతకాలు సాధించిన అస్లాంబాష, యువరాజు లను, కాంస్య పతకాలు సాధించి క్రాంతికిరణ్, రుత్విక్, విశ్వతేజలను, శిక్షణ ఇచ్చిన పిడి ఈరన్నలను ప్రిన్సిపాల్ రాఘవరావు, స్కూల్ కమిటీ చైర్మన్ విశ్వేశ్వరయ్యస్వామి, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని విజయం సాధించి పాఠశాలకు పేరు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్, ఉపాధ్యాయులు సద్గురుడు, బాలక్రిష్ణ, మంజుల, మల్లమ్మ, ఎన్ఎంసి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చెత్త బుట్టలను పంపిణి చేసిన సర్పంచ్



**తుగ్గలి,ఏప్రిల్ 3,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎండ చౌడప్ప,పంచాయితీ కార్యదర్శి చిన్న వెంకటేష్ గ్రామ ప్రజలకు చెత్త బుట్టలను పంపిణి చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు ఇంటికి రెండు బుట్టలు ఇవ్వడం జరిగిందని, ఒక బుట్టలో తడిచెత్త,మరొక బుట్టలో పొడ చెత్తను వేసి ఉంచితే పారిశుధ్య కార్మికులు వాటిని సేకరించిన తరువాత చెత్త షెడ్డులో వేస్తారని తెలిపారు.చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండ తప్పని సరిగా బుట్టలను వాడి గ్రామ పరిశుభ్రతకు సహకరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రకమంలో ప్రతాప్‌యాదవ్,పారిశుద్ద కార్మికులు, స్తానికులు పాల్గొన్నారు.

## ఎబివిపి ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ప్రారంభం




**పత్తికొండ,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:** ఎబివిపి ఆధ్వర్యంలో ఉచిత పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ తరగతులను డాక్టర్.కల్పన, సి.ఐ.పులిశేఖర్,ప్రారంభించారు. గురువారం జరిగన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు పేద మధ్య తరగతి విద్యార్థులకు ఏబివిపి కల్పించిన ఈ అవకాశాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. 2025 పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు ఉపయోగించుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవుల పవన్ కళ్యాణ్, ఏబివిపి పత్తికొండ నగర కార్యదర్శి అశోక్, రాబర్ట్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## విశిష్టసంఖ్యకు గడువు రెండురోజలు మాత్రమే

– జిల్లా వ్యవసాయాధికారి మురళీక్రిష్ణ



**రుద్రవరం, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** రైతువిశిష్ట గుర్తింపుసంఖ్య నమోదుకు గడువు రెండురోజులు మాత్రమే ఉందని జిల్లా వ్యవసాయాధికారి మురళీక్రిష్ణ తెలిపారు. ఆయన గురువారం రుద్రవరం మండలంలోని రైతుసేవాకేంద్రాల సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా మురళీక్రిష్ణ మాట్లాడుతూ రుద్రవరం మండలంలో విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదులో 68శాతం మాత్రమే పూర్తిచేశారన్నారు. రెండురోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతుసేవా కేంద్రాల సిబ్బందిలో తక్కువగా నమోదు చేసిన వారిలో నిర్దేశించిన లక్ష్యాలను ఎందుకు చేరుకోలేకపోయారో కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఇందుకు రైతుసేవా కేంద్రాల సిబ్బంది వివరణ ఇస్తూ డిపట్టాభూములు, ప్రభుత్వ భూములు, ఇనాంభూములు రీసర్వే చేసిన గ్రామాల్లో జాయింటు ఎల్‌పిఎంఎస్, పలు సమస్యల వల్ల లక్ష్యాలను చేరుకోలేకపోయామని తెలియజేశారు. ఆళ్లగడ్డ వ్యవసాయసహాసంచాలకులు కె.రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రైతు విశిష్టసంఖ్య కొరకు నమోదు చేసుకోని వారు రెండురోజుల్లోగా రైతు సేవాకేంద్రాల సిబ్బంది వద్దకు వెళ్లి తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలకు అర్హులవుతారని సూచించారు. రైతు సేవాకేంద్రాల సహాయకులు రైతులకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి జి.సుమతి, రైతుసేవాకేంద్రాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం కుటుంబ సాధికార సారధులు



**ఆలూరు,ఏప్రిల్ 3,ప్రభాతవార్త:**
గ్రామాల్లో 60 మందికి ఇద్దరు కుటుంబ సాధికార సారధులను నియమిస్తున్నట్లు ఆలూరు టిడిపి నాయకులు గిరి మల్లేష్‌గౌడ్ తెలిపారు. గురువారం స్థానిక ఇబ్రహీం ఫంక్షన్‌హాల్ వద్ద ఆయన మాట్లాడుతు టిడిపి సభ్యత్వం ఉన్నవారిని మాత్రమే కుటుంబ సాధికార సారధులుగా నియమించి వారి ద్వారా సంక్షేమ పథకాలు అమలును టిడిపి అధిష్టానం పరిశీలిస్తుందన్నారు. అలాగే గ్రామాలలో సమస్యలు కూడా వారి ద్వారా తెలుసుకొని పరిష్కారించేందుకు టిడిపి ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ కృషిచేస్తారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధిపై అడుగులు వేస్తుందన్నారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలు గమనించాలన్నారు.

## డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం ఏప్రిల్ 14లోపు ఏర్పాటుచేయకపోతే రిలేనిరాహారదీక్షలు



**నంద్యాల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం నంద్యాల ప్రధాన కూడలిలో ఏర్పాటుచేయకపోతే రిలేనిరాహారదదీక్షలు చేపడతామని బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ విద్యార్థి యువజనసంఘాలు గురువారం డిమాండు చేశాయి. ఈ సందర్భంగా మాదిగవిద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాయికాటిబెనర్జిమాదిగ, వంకిరి రామచంద్రుడులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి నంద్యాల నడిబొడ్డులో ప్రపంచ మేధావి భారతరత్న డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుచేయాలని విద్యార్థి, యువజన, ప్రజాసంఘాలు ధర్నాలు, నిరాహారదీక్షలు చేసిన అంశాన్ని గుర్తు చేశారు. ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతిలోపు విగ్రహం ఏర్పాటుచేయకపోతే నిరసన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## ప్రైవేటు ఉపాధ్యాయులకు 12నెలల వేతనం ఇవ్వాలి

– పిడిఎస్‌యు రాష్ట్ర అధ్య క్షులు ఎస్‌ఎండి.రఫీ



**నంద్యాల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అద్యాపకులకు 12నెలల వేతనం చెల్లించాలని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌ఎండి.రఫీ తెలిపారు. ఆయన గురువారం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు అందులో పనిచేస్తున్న అధ్యాపకులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారన్నారు. శ్రమకు తగ్గవేతనం లేక ప్రైవేటు ఉపాధ్యాయులు సతమతమవుతున్నారన్నారు. యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద సంవత్సరానికి ఫీజులు వసూలు చేస్తూ ఉపాధ్యాయులకు మాత్రం 10నెలల జీతం ఇచ్చి సరిపెడుతున్నారన్నారు. పాఠశాలలు, కళాశాలలు, విద్యార్థులకు ర్యాంకులు రావాలన్నా, స్కూల్స్, కాలేజిలలో అడ్మిషన్లు పెరగాలన్న కీలకభూమిక అందులో పనిచేసే సిబ్బందిదే అన్నారు. కనీస సౌకర్యాలకు నోచుకోని జీవితాలు ప్రైవేటు విద్యాసంస్థలో పనిచేస్తున్న ఉపాధ్యాయులవని అనా న్రు. కనీసం పిఎఫ , ఈఎస్ఐ సౌకర్యం వంటివి ఏమి లేకుండ ఉద్యోగభద్రత లేకుండ సంవత్సరాల తరబడి పాఠశాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న వాళ్లకు గుర్తింపులేదన్నారు. ప్రభుత్వాలు సైతం ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పివారిని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను ఆలకించి వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని ఎస్‌ఎండి.రఫీ కోరారు.

## ప్రైవేట్ ఆసుపత్రుల వివరాలు 10 రోజుల్లో పంపాలి

– ఏప్రిల్ 10 వరకు స్వచ్ఛ సర్వేక్షన్ ఫీడ్‌బ్యాక్ గడువు పొడిగింపు



**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్తః**
నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో సంభవించిన జననాలు, మరణాల వివరాలను పదిరోజుల్లో నగర పాలక సంస్థకు పంపాలని నగరపాలక సంస్థ ప్రజారోగ్యధికారి డా.కె విశ్వేశ్వర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. వివరాలను పంపడంలో జాప్యం చేస్తే ఒక్కొక్క జననము, మరణం మీద రూ.2 వేలు జరిమాన విధించడం జరుగుతుందని ఆ రుసుమును సంబంధిత ఆసుపత్రి యాజమాన్యమే భరించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఆ రుసుం యాజమాన్యం ప్రజల నుండి వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే ఆ ఆసుపత్రి సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్, డిఎంహెచ్‌ఓలకు సిఫారస్సు చేయడం జరుగుతుందని ప్రజారోగ్యాధికారి హెచ్చరించారు. స్వచ్ఛ సర్వేక్షన్ ఫీడ్‌బ్యాక్ ఏప్రిల్ 10 వరకు పొడిగింపుః దేశవ్యాప్తంగా నగరాల్లో పట్టణాల్లో స్వచ్ఛత పనులపై అభిప్రాయాలను సేకరించేందుకు చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షన్ సిటిజన్ ఫీడ్ గడువును ఏప్రిల్ 10 వరకు కేంద్ర ప్రభుత్వం పొడిగించిందని ప్రజారోగ్యాధికారి తెలిపారు. ఇంకా ఫీడ్‌బ్యాక్ ఇవ్వని పౌరులు తక్షణమే ఈ లింకు హెచ్‌టిటిపిఎస్;// ఎస్‌బిమురుబాన్.ఓఆర్‌జి/ఫీడ్‌బ్యాక్ ద్వారా అభిప్రాయాలను తెలిపి నగరాన్ని జాతీయస్థాయిలో అగ్రస్థానంలో నిలబెట్టేందుకు సహకరించాలని ప్రజారోగ్యాధికారి కోరారు.

# కైరుప్పల గ్రామంలో వైభవంగా వీరభద్రస్వామి రథోత్సవం






**ఆస్పరి,ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** మండల పరిదిలోని కైరుప్పల గ్రామంలో కొలిచే వారికి కొంగుబంగారంగా వెలుగొందుతున్న శ్రీవీరభధ్రస్వామి,కాళీకాదేవిల రథోత్సవం గురువారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ఆకుపూజ, పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం, మంగళారతి తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం 5.40 గంటల సమయంలో వీరభద్రస్వామి, కాళీకాదేవీల ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి రథోత్సవం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చి రథంలో కూర్చోబెట్టి రథానికి అంబలి ప్రసాదం సమర్పించి, రుద్రహోమం నిర్వహించి జన సంధోహం మధ్య రథోత్సవాన్ని అశేష భక్తజనుల మధ్య రథాన్ని లాగారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి కారుమంచి, కలపరి,పుప్పాలదొడ్డి, చెన్నంపల్లి, యాటకల్లు, దొడగుండ, ఆలరుదిన్నె, వలగొండ తోపాటు కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ రథోత్సవ వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఆస్పరి సి.ఐ.మస్తాన్‌వలి ఆధ్వర్యంలో భంధోభస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో రామప్రసాద్, సర్పంచ్ కాసారం తిమ్మక్క, ఎం.పి.టి.సి.లక్ష్మి, నీటి సంఘం చైర్మన్ బసవరాజు, ఆలూరు మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ బిటెక్ వీరభద్రి,వీరేష్‌స్వామి, టిడిపి నాయకులు అంగడి వీరభద్రప్ప,శేషిరెడ్డి,వీరేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**వీరభద్రస్వామిని దర్శించుకున్న గిరి మల్లేష్‌గౌడ్**

కైరుప్పల గ్రామంలో వెలసిన శ్రీవీరభద్రస్వామి, కాళీకాదేవిల రథోత్సవం సంధర్భంగా ఆలూరు టిడిపి ఇన్‌చార్జ్ వీరభద్రగౌడ్ తనయుడు గిరి మల్లేష్‌గౌడ్ స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**తుగ్గలి,ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** వేసవి నేపథ్యంలో ఎండ తీవ్రతకు గురి కాకుండా పలు జాగ్రత్తలు పాటించాలని స్తానిక ప్రభుత్వ ఆయుర్వేద హాస్పటల్ వైద్య అధికారి డాక్టర్.జి.అమర్‌నాథ్ ప్రజలకు సూచించారు. గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఎండకు ఎక్కువగా తిరిగితే వడదెబ్బ సోకే అవకాశాలు ఉంటాయన్నారు.వడదెబ్బ లక్షణాలు విపరీతమైన తలనొప్పి, తల తిరగడం,తీవ్రమైన జ్వరం కలిగి ఉండడంచ మత్తునిద్ర, కలవరింతలు,పిట్స్ లేదా పూర్తి అపస్మారకస్థితి లక్షణాలు ఉంటాయన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగాఅ ఉన్నప్పుడు తెలుపు రంగు గల పలుచటీ కాటన్ వస్త్రలు ధరించాలని, తలకు టోపి పెట్టుకోవాలి, ఉప్పు కలిపిన మజ్జిగ,గ్లూకోస్ కలిపిన నీటిని త్రాగాలన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని చల్లటి ప్రదేశంలోకి చేర్చాలన్నారు. నలుపు రంగు దుస్తులు,మందమైన బట్టలు ధరించ రాదని ఆయన తెలిపారు. ఎక్కువ బాగం టెంకాయ నీరు, చల్లటి నీటిని తీసుకోవాలన్నారు. ఎలాంటి లక్షణాలు కనిపించిన స్తానిక ప్రభుత్వ వైద్యశాలలో చికిత్సలు పొందాలన్నారు,.

## వక్ఫ్‌బోర్డు బిల్లు ప్రవేశపెట్టడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన



**ఆదోనిలీగల్, ఏప్రిల్03, ప్రభాతవార్త;** భారతదేశ చరిత్రలోనే నిన్నటి రోజు ఒక చీకటి రోజు అని, పార్లమెంట్‌లో వక్ఫ్‌బోర్డు బిల్లును బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టి ముస్లీం సమాజాన్ని మొత్తం చీకటి వ్యవస్థలోకి నెట్టిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్ అన్నారు. ఈమేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీనివాసభవన్ కూడలి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిశెట్టి ప్రకాష్ మాట్లాడుతూ ఈ వక్ఫ్‌బోర్డు బిల్లు గురించి సాక్షాత్తు దేశ హోం మంత్రి అమిత్‌షా మాట్లాడుతూ ఈ బిల్లు తీసుకురావడం వల్ల పేద ముస్లీం వర్గాలకు న్యాయం జరుగుతుందని అబద్ధపు మాటలు పార్లమెంటులో చెప్పడం జరిగిందన్నారు. ఈ బిల్లు వల్ల ఏ పేద ముస్లీం వర్గాలకు న్యాయం జరగదన్నారు. ఈ వక్ఫ్‌బోర్డు సవరణ కమిటీలో సభ్యులు ఏ ఒక్క ముస్లీం నాయకులు గానీ ఏ ఒక్క ముస్లీం పెద్దలు కానీ కలిసిన దాఖలాలు లేవన్నారు. ఈ బిల్లు వల్ల ముస్లీం పేద వర్గాలకు న్యాయం జరుగుతుందని, ఇది ఒక సమాజంపై ఒక పార్టీ జరుపుతున్న దాడిగానే మేము అభివర్ణిస్తున్నామన్నారు. కర్నూలు జిల్లా మైనార్టీ మాజీ అధ్యక్షులు ఎండీ నూర్ మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఆయన ఆత్మ పవన్‌కళ్యాణ్ పార్టీలు అయిన టీడీపీ, జనసేన పార్టీలు కూడా ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడం ఏపీ ముస్లీం సమాజం గమనించాలన్నారు. ఏపీ ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ ఈ బిల్లుకు మద్దతు ఇవ్వమని చెప్పి, నేడు నమ్మించి ముస్లీం ఓట్లను వేయించుకుని, ఇప్పుడు కుర్చీలో కూర్చొన్నాక మాట మార్చడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ముస్లీం సమాజం గమనించాలన్నారు. ఈ నిరసనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఏపీఓ, టిఏలకు సన్మానం



**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** జాతీయగ్రామీణ ఉపాధి శాఖలో పనిచేస్తున్న ఏపీఓ విమలమ్మ, జేఈ రమేష్‌నాయుడు, టిఏలు రాజేశ్వర్‌రావు, భూషమ్మ, వెంకటమ్మలను ఎంపీపీ సరోజిని వర్జినియా ఎంపీడిఓ చంద్రశేఖర్‌లు సన్మానించారు. మండలంలో ఉపాధి హామి స్కీంలో పనిచేస్తున్న వీరందరు అంకితభావంతో పనిచేశారని ఏపీఓ విమలమ్మ ఎలాంటి డిజిగ్నేషన్ తేడా లేకుండా అందరితో కలిసి కుటుంబ సభ్యులుగా పనిచేశారని ఎంపీడిఓ, ఎంపీపీ అన్నారు. అంకితభావంతో పనిచేసే వారు ఎక్కడా పనిచేసినా తగిన గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వరప్రసాద్, రాజశేఖర్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## అవసరాలకు అనుగుణంగా ఋణాలు పొందవచ్చు

**– మంత్రాలయం ఏపిఎం నగరూరు రాజశేఖర్**



**మంత్రాలయం,ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని పొదుపు గ్రూపు మహిళలు అవసరాలకు అనుగుణంగా ఎప్పుడైనా ఐకెపి ద్వారా ఋణాలు పొందవచ్చని ఏపిఎం నగరూరు రాజశేఖర్ అన్నారు. గురువారం స్థానిక ఐకెపి భవనంలో విబికెలు,ఎన్యుమరేటర్స్‌కు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ తరగతులు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నారు. రెండవరోజు సమావేశంలో ఏపిఎం మాట్లాడుతూ విబికెలు,ఎన్యుమరేటర్‌లు మండలంలో ఎంతమంది పొదుపు మహిళలకు ఋణాలు అవసరం,ఎంతమొత్తంలో అవసరం,ఎన్నిరోజుల్లో అవసరమో తదితర వివరాలను సేకరించాలన్నారు. మహిళల కుటుంబాల అవసరాలకు,జీవనోపాధి నిమిత్తం,ఆదాయ అభివృద్ది కొరకు పెట్టుబడి ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలన్నారు. సంఘంయొక్క సంవత్సరపు ప్రణాళికను సిద్దం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ కో-ఆర్డినేటర్ మధు,సిసిలు రామాంజినేయులు,బసవరాజు,ఖాజా,రామలింగ తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి

**– తహసీల్దార్‌కు విన్నవించిన సీపీఎం నాయకులు**



**దేవనకొండ, ఏప్రిల్03, ప్రభాతవార్త;** ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన కరువు మండలాల జాబితాలో దేవనకొండ మండలం లేదని, వెంటనే దేవనకొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సీపీఎం పార్టీ జిల్లా నాయకులు బి.వీరశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం స్థానిక రైతులతో కలిసి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు వీరశేఖర్, మండల కమిటీ సభ్యులు అశోక్, యూసుఫ్‌బాషాలు మాట్లాడుతూ ఖరీఫ్, రబీ సీజన్‌లలో మండల రైతాంగం తీవ్రంగా నష్టపోయిందన్నారు. అకాల వర్షాలు, తుఫాన్‌ల ధాటికి రైతులు సాగుచేసిన మిరప, పప్పుశనగ, వేరుశనగ పంటలు దెబ్బతిన్నాయన్నారు. సరైన దిగుబడి రాక భారీగా మండల రైతులు నష్టానికి గురయ్యారన్నారు. రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాలేదన్నారు. ప్రభుత్వం మరోసారి పునరాలోచించి దేవనకొండ మండలాన్ని కరువు జాబితాలో చేర్చాలన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని దేవనకొండ, మాచాపురం, కుంకనూరు గ్రామాల రైతులు రంగన్న, చిన్నబండ్లి, సూరి, రామాంజనేయలుఉ, రంగన్న, లక్ష్మన్న, ఆంజనేయులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో మహిళా భద్రతపై అవగాహన



**ఆత్మకూరు ఏప్రిల్3 ప్రభాతవార్త;** పట్టణంలోని పెద్ద కబేళ, సమీపంలో చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో మహిళా భద్రతపై గురువారం ఆత్మకూరు డిఎస్పి ఆర్ రామంజి నాయక్ అర్బన్ సీఐ రాము ఆదేశాలతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు మహిళలకు అవగాహన కల్పించారు పాఠశాల ఉపాధ్యాయుల తో. మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళా భద్రత ఎంతో కీలకం అని పేర్కొన్నారు. పబ్లిక్ ప్రదేశాల్లో, విద్యా సంస్థల్లో, ఇంటర్నెట్ వాడకంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. అనుమానాస్పద వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్లు, సోషల్ మీడియా మోసాలు గురించి అప్రమత్తంగా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం శక్తి యాప్ గురించి ప్రత్యేకంగా తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఒక్క బటన్ నొక్కితే పోలీస్ విభాగానికి సమాచారం వెళ్లేలా ఈ యాప్ను రూపొందించారు

## అవార్డు గ్రహీతకు అభినందనలు..

**– అవార్డు గ్రహీత వంకదారు శ్రీనాథ్‌గుప్తాను అభినందించిన సబ్‌కలెక్టర్**

**– సేవా కార్యక్రమాలను కొనసాగించాలని సబ్‌కలెక్టర్ పిలుపు**



**ఆదోనిలీగల్, ఏప్రిల్03, ప్రభాతవార్త;** ఆదోని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తాను ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్ అభినందించారు. గత నెలలో ఆయనకు ఉత్తమ సంఘ సేవ కర్తగా, ఉత్తమ సంఘసేవ కేటగిరిలో తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన మెగా హెల్ప్ ఫౌండేషన్ వారు బంగారు నంది అవార్డును అందజేశారు. ఈ మేరకు గురువారం ఆయనను సబ్‌కలెక్టర్ తన కార్యాలయానికి పిలిపించి శాలువా వేసి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ శ్రీనాథ్‌గుప్తా సేవలు మరువలేనివన్నారు. సేవా కార్యక్రమాలను కొనసగించాలని పిలుపునిచ్చారు. సాటి మనిషికి సాయం చేసే ఆలోచన ఉండడం మంచి విషయమన్నారు. ప్రతిఒక్కరూ శ్రీనాథ్‌గుప్తాను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శ్రీనాథ్‌గుప్తా సేవలను సబ్‌కలెక్టర్ ప్రశంసించారు.

## ఎనుమరేటర్లకు కొనసాగుతున్న శిక్షణా కార్యక్రమం



**దేవనకొండ, ఏప్రిల్03, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన దేవనకొండలోని మండల మహిళా సమాఖ్య స్త్రీ శక్తి భవన్‌లో మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో రెండోరోజు గురువారం ఎనుమరేటర్ల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఒక ఎనుమరేటర్ ఆరు చిన్న పొదుపు సంఘాల కుటుంబాల సర్వేలను ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అవసరాలు, అప్పులను ఏ నెలలో ఏ రకమైన అప్పు అవసరమో, ఆ వివరాలను ఎస్ఈఆర్‌పీలో ఏవిధంగా అప్‌డేట్ చేయాలనే విషయాలను శిక్షణ ఇచ్చినట్లు మండల సమాఖ్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి తెలిపారు. శుక్రవారం నుంచి వారికి కేటాయించిన ఆరు చిన్న సంఘాల సభ్యుల కుటుంబాల వార్షిక ఆర్థిక ప్రణాళిక ప్రకారం వివరాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు.. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏపీఎం నరసన్న, సీసీలు మస్తాన్, ముద్దరంగడు, ప్రభాకర్, స్వామన్న, అకౌంటెంట్ శివ, వివిధ గ్రామాల వీఓఏలు, ఎనుమరేటర్లు పాల్గొన్నారు.

## భూ రికార్డులు పరిశీలన



**హాలహర్వి, ఏప్రిల్03, ప్రభాతవార్త;** మండలంలోని అర్ధగేరి గ్రామంలో గురువారం రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి భూ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రమేష్ మాట్లాడుతూ అర్ధగేరి గ్రామంలో త్వరలో రీ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. దీంతో గ్రామంలో భూస్వచ్ఛీకరణ గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. రీ సర్వే నిర్వహించడం ద్వారా గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. అంతేగాకుండా పట్టా భూములు, ప్రభుత్వ భూములు గుర్తించి హద్దులు చూపించడం జరుగుతుందన్నారు. రీ సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు తిప్పన్న, రమేష్, వీరేష్, నాగరాజు, ఈరప్ప తదితరులు పాల్గొన్నారు.

## భారత క్రీడా కేంద్రానికి నంద్యాల తైక్వాండో క్రీడాకారులు



**నంద్యాల టెక్కె, 03 ఏప్రిల్, ప్రభాతవార్త:**

భారత క్రీడా కేంద్రానికి నంద్యాల తైకా్వండో క్రీడాకారులు ఎంపికైనట్లు ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కర్నూలు జిల్లా మాజీ ఒలంపిక్ సంఘం చైర్మెన్ డాక్టర్ జి.రవికృష్ణ ప్రకటించారు. నంద్యాల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నంద్యాల క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ రవికృష్ణ క్రీడాకారులకు జ్ఞాపికలు అందజేయగా కోచ్‌లను శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా రవికృష్ణ మాట్లాడుతూ భారత క్రీడలశాఖ ఆధ్వర్యంలో కర్నూలులోని తైక్వాండో కేంద్రానికి ఫిబ్రవరిలో జరిగిన ఎంపిక పోటీలలో నంద్యాలకు చెందిన పవన్ తేజ, జంషీద్ హుస్సేన్‌లు ఎంపికైనట్లు తెలిపారు. ఈ క్రీడా కేంద్రంలో చదువుతోపాటు తైక్వాండోలో జాతీయ కోచ్‌లతో శిక్షణ ఇప్పించడం జరుగుతుందన్నారు. ఉచిత వసతితోపాటు భోజనం, క్రీడా పోటీలలో పాల్గొనడానికి అవసరమైన క్రీడా పరికరాలను కేంద్రమే సమకూరుస్తుందన్నారు. నంద్యాల క్రీడాకారులు ఎంపిక కావడంతో గర్వంగా ఉందని క్రమశిక్షణతో నిరంతర సాధన ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో శిరిగిరి రమేష్, ఎంపీపీ.రమణయ్య, చింతమాని బాలిస్వామి, చంద్రమోహన్, ఇమ్మడి రామకృష్ణుడు, సురేష్, సుంకయ్య కోచ్‌లు మహబూబుబాషా, ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

## నేడు మన్ను మారెమ్మ దేవి విగ్ర ప్రతిష్టాపన

**ఆదోని రూరల్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త :**



మండలం పరిధిలో పెద్దహరివణం గ్రామంలో శ్రీ,మన్ను మారెమ్మ దేవి శిల విగ్రహ ప్రతిష్టాపన చేస్తున్నట్టు గ్రామస్తులు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి గోపూజ నిరీక్షణ, ప్రతిష్టంగా హోమం,ప్రాణ ప్రతిష్టాపము, పంచామృతంబిషేకం, గోపుర కలశ స్థాపన,కాశసాభిషేకము,నైవేద్యము, మహామంగళ హారతి,అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. శుక్రవారం రాత్రి 8:30 నిమిషాలకు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి మహత్యము బయలు నాటకం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు,అధికారులు హాజరవుతున్నట్టు గ్రామస్తులు తెలిపారు

## ఉత్సాహంగా విజేత టాలెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవం



**ఆదోని రూరల్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండలం పరిధిలో పెద్దహరివణం గ్రామంలో విజేత టాలెంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 15వ వార్షికోత్సవము, ఎస్.జి.ఎల్.ఇంగ్లీష్ మీడియం స్కూల్ పాఠశాల మొదటి వార్షికోత్సవం కార్యక్రమం స్కూల్ ఆవరణలో ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ కరెస్పాండెంట్ రంగస్వామి అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిధిలుగా హాజరైన గ్రామ పెద్దలు ఆదినారాయణ రెడ్డి,మెడికల్ నాగరాజ్,కుప్పలదొడ్డి గర్జప్ప,బీపీ వీరేశప్ప,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాము,మాజీ ఎంపిటిసి సభ్యులు బసవరాజ్,విద్యార్థులనుద్దేశించి ఉత్తేజభరితంగా ప్రసంగించారు.క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాంక్షించారు.కరస్పాండెంట్ రంగస్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా ఏకతాటిపై ఉంటూ అందరూ సమన్వయంతో పని చేస్తారని,ఆరోగ్యకరమైన పోటీ తత్వంతో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు.అనంతరం సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి,వివిధ రకాల పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు.ఈ కార్యక్రమంలో జావన్కి మల్లికార్జున, హెచ్.కె.వీరేష్,సిఆర్పి హుస్సేన్ ప్ప,మీసేవ నాగరాజ్, నాగేంద్రప్ప,ప్రధానోపాధ్యాయులు పరమేష్,రవి, ఉపాధ్యాయులు రమాదేవి, గాయత్రి, ఉమాదేవి,కాలింగ,మహబూబ్ బాషా, ఉల్లిగప్ప, లింగన్న, కాలింగప్ప, గాదిలింగమ్మ, భవాని, జ్యోతి, కాజా పాల్గొన్నారు.

## బాలికల విద్యను ప్రోత్సహించాలి




**ప్యాపిలి ఏప్రిల్ 3ప్రభాతవార్త:** బాలికల విద్యను ప్రోత్సహించాలని ప్రిన్సిపాల్ సుబ్రమ్మణ్య అన్నారు. 202425 విద్యా సంవత్సరానికి ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన పది మంది విద్యార్థినీలకు గురువారం కర్నూలు మలబార్ గోల్డ్ యాజమాన్యం స్కాలర్ షిప్ లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ లో మంచి మార్కులు సాధించిన విద్యార్థినీలకు ప్రోత్సాహకంగా నగదును బ్యాంకు ఖాతాలో జమ చేశారని పేర్కొన్నారు.80 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారికి పది వేలు, 70 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థినులకు రూ 8000లను ప్రకారం ఇచ్చినట్లు వివరించారు. పేద విద్యార్థినిలకు స్కాలర్ షిప్ లను అందించిన మలబార్ గోల్డ్ యాజమాన్యంకు కళాశాల ప్రధానాచార్యులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థినిలకి ఆర్థిక సహాయం మలబార్ గోల్డ్ యాజమాన్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

## పాములపాడు ఏపీఓగా అలివేలు మంగమ్మ బాధ్యతలు



**పాములపాడు (రూరల్), ఏప్రిల్ 3, ప్రభాతవార్త:** పాములపాడు నూతన ఏపీఓగా అలివేలు మంగమ్మ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు పనిచేస్తున్న ఏపీఓ విమలమ్మ బదిలీపై కొత్తపల్లెకు వెళ్లగా నందికొట్కూరులో విధులు నిర్వహిస్తున్న అలివేలు మంగమ్మ బదిలీపై పాములపాడులో బాధ్యతలు చేపట్టారు. ఈసందర భంగా అలివేలు మంగమ్మ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో జాతీయ గ్రామీణి ఉపాధి పనులను పనికోరిన వారందరికి పనులు కల్పించేందుకు సిబ్బంది సహకారంతో, అందరి సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు.

## వక్ఫ్‌బోర్డు సవరణ రాజ్యాంగానికి వ్యతిరేకం



**నందికొట్కూరు,ఏప్రిల్ 3,ప్రభాతవార్త:** వక్ఫ్‌బోర్డ్ సవరణ బిల్లు రాజ్యాంగానికి వ్యతిరేకమని సిపిఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ నాయకులు తెలిపారు. గురువారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగన సమావేశంలో జిల్లా నాయకులు పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతు దేశంలోని ముస్లీంలను లక్ష్యంగా చేసుకొని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ఏకపక్షంగా తీసుకువచ్చిందని,ఈ బిల్లు ద్వారా ప్రభుత్వమే వక్ఫ్ బోర్డుకు సంభంధించిన ఆస్తులను ఆక్రమించుకోవాలని చూస్తున్నదని ఆయన విమర్శించారు.ప్రతిపక్ష సభ్యులు అందరు నోట్ పంపినప్పటికి జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఇటీవలే బిల్లును ఆమోదించి నేడు చట్టసభల్లో కూడా అమోదం పొందించడం ముమ్మాటికి రాజ్యాంగవ్యతిరేకమని, నేటి బుల్డోజర్ రాజ్ లాగానే వక్ఫ్ సవరణ బిల్లును మనపై రుద్దుతున్నారని ఆయన తెలిపారు. ఈ బిల్లును సిపిఐ(ఎం.ఎల్)వ్యతిరేకిస్తుందన్నారు. ఈ సమవేశంలో నయకులు ఎస్.బీబీ.లక్ష్మిదేవి,వేల్పుల ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికల్లో శ్రీరాములు ప్యానెల్ విజయకేతనం..

**– న్యాయవాదుల నుంచి అభినందనల వెల్లువ**

**– కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్న ప్యానెల్ సభ్యులు**



**ఆదోనిలీగల్, ఏప్రిల్03, ప్రభాతవార్త;** ఉత్కంఠభరితంగా సాగిన ఆదోని బార్ అసోసియేషన్ ఎన్నికల ఫలితాలు బుధవారం రాత్రి వచ్చాయి. ఇందులో సీనియర్ న్యాయవాది శ్రీరాములు ప్యానెల్ ఘన విజయం సాధించి విజయకేతనం ఎగురవేసింది. అధ్యక్ష స్థానానికి శ్రీరాములుకు 192 ఓట్లు రాగా, మధుసూదన్‌రెడ్డికి 91 ఓట్లు వచ్చాయి. కార్యదర్శిగా పోటీ చేసిన జీవన్ సింగ్‌కు 197 ఓట్లు రాగా, నెట్టికంటయ్యకు 88 ఓట్లు, ఉపాధ్యక్షుడిగా పోటీ చేసిన వెంకటేష్‌కు 206 ఓట్లు రాగా, లోకేష్‌కు కేవలం 80 ఓట్లు వచ్చాయి. సంయుక్త కార్యదర్శిగా పోటీ చేసిన రాజారత్నంకు 167 ఓట్లు రాగా, ఖలందర్‌బాషాకు 118 ఓట్లు వచ్చాయని ఎన్నికల అధికారి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు.

**– గెలుపొందిన ప్యానెల్ సభ్యులకు సన్మానం :** గెలుపొందిన సీనియర్‌న్యాయవాది శ్రీరాములు ప్యానెల్ సభ్యులను న్యాయవాదులు పూలమాలలు, దుశ్శాలువాలు వేసి ఘనంగా సన్మానించారు. కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేశారు. గెలుపొందిన సీనియర్ న్యాయవాది శ్రీరాములు మాట్లాడుతూ బార్ అసోసియేషన్ నెలకొన్న సమస్యల పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు.

## కామ్రేడ్ సుగుణమ్మ ఆశయాలను సాధిస్తాం-సిపిఐ

**నంద్యాల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**



భారత కమ్యూనిస్టుపార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి, మహిళా ఉద్యమనాయకురాలు కామ్రేడ్ సుగుణమ్మ ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం నంద్యాలలోని సిపిఐ కార్యాలయంలో సుగుణమ్మ ప్రథమవర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి ఎస్.బాబాఫకృద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న,ఎఐటిఐయుసిన పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమినిశ్రీనివాసులు, డి.శ్రీనివాసులు, ఎపి మహిళాసమాఖ్య నంద్యాల పట్టణ కన్వీనర్ పి.సుశీలమ్మ, ఎఐటియుసి నాయకులు బాలవెంకటేశ్వర్లు, పుల్లయ్య, అమీర , సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శిగా సుగుణమ్మ అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. జిల్లా విభజన అనంతరం నంద్యాల జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యురాలిగా, ఎపి మహిళాసమాఖ్య జిల్లా ప్రధానకార్యదర్శిగా, అంగన్‌వాడీ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుగుణమ్మ మహిళా సమస్యల పట్ల ఎప్పటకప్పుడు స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వము, పోలీసు అధికారులతో మమేకమై మహిళలకు అండగా నిలిచే నాయకురాలు సుగుణమ్మ అనారోగ్యానికి గురై మృతిచెందడం బాధాకరమన్నారు ఆమె ఆశయాలు సాధించేందుకు నేటితరం మహిళలు యువత కదలి రావాలని సిపిఐ నాయకులు పిలుపునిచ్చారు.

# పిఎం సూర్య ఘర్‌పథకాన్ని సద్వినియోగం అయ్యేలా చర్యలు తీసుకోవాలి

**– జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా**

**నంద్యాల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త ప్రతినిధి**

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస ృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకురావాలని జిలా ్ల కలెక్టరు జి.రాజకుమారి విద్యుత్ అధికారులు, వెండర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియోకాన్పరెన్స్ హాలులో పిఎం సూర్య ఘర్, కుసుమ్ పథక అమలుపై జాయింటుకలెక్టర్‌తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మాట్లాడుతూ వినియోగదారుల విదు ్యత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు కేంద్రప్రభుత్వం అమల ుచేస్తున్న పిఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగమయ్యేలా చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలో ఇప్పటివరకు 87,632 మంది ఎస్సి, ఎస్టి వినియోగదారులు సూర్య ఘర్ సోలార్ ప్యానెల్ కనెక్షన్ కోసం పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. పిఎం సూర్య ఘర్‌కు సంబంధించి ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్లపై సోలార్ పలకలు ఏర్పాటుచేసేలా లక్ష్యాన్ని నిర్దేశించారని, కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించి లక్ష గృహాలకు సోలార్ ప్యానెల్ ఏర్పాటుచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టరు ఆదేశించారు. ఒక కిలో వాట్ యూనిట్ ఏర్పాటుచేసుకుంటే రూ.30వేలు, రెండుకిలోవాట్‌లకు రూ.60 వేలు, మూడు కిలో వాట్‌లకు రూ.78వేలు సబ్సిడీ అందుతుందన్నారు. మిగిలిన మొత్తాన్ని బ్యాంకుల నుంచి రుణసదు పాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటింటికి వెళ్లి వినియోగదారులకు వివరించేలాసచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లను ఆదేశించాలని విద్యుత్ ఇఇ, డిఇలకు కలెక్టర్ సూచించారు. సోలార్ ప్యానెల్ నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను పవర్‌గ్రిడ్‌కు పంపించి గ్రిడ్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు సరఫరా అందించే విషయాన్ని కూడ వినియోగదారులకు స్పష్టంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. మండలాల్లో స్థానికంగా ఉన్న వెండర్లను గుర్తించి ఆయా ప్రాంతాలను



కేటాయించాలని కలెక్టరు సూచించారు. నమోదు చేసుకున్న వినియోగదారులకు ఆలస్యం లేకుండ త్వరితగతిన ఆమోదించి సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు వెందరు ్ల తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి ప్యానెళ్లను చెన్నై, బెంగళూరు, హైదరా బాద్‌ల నుంచి ముందుగానే తెప్పించు కోవాలని వెండర్లకు కలెక్టరు సూచించారు. పిఎం కుసుం పథకం క్రింద జిల్లాలో 130 విద్యుత్ సబ్‌స్టేషన్లకు అవసరమైన స్థలాల సేకరణకు ప్రతిపాదనలు ఇవ్వాలని కలెక్టరు విద్యుత్ అధికారులను ఆదేశించారు. మిడుతూరు మండలం కడుమూరు గ్రామంలో 143 ఎకరాల స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలన్నారు. అలాగే కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లకు గుర్తించిన మూడువేల ఎకరాలను విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సుధాకర్‌కుమార్, ఇఇ టెక్నికల్ నాగేశ్వరరావు, నంద్యాల ఇఇ శ్రీనివాసులురెడ్డి, డోన్ ఇఇ కమలాకర్‌రావు, ఎల్డిఎం రవీంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సీతారాములకు వెండి కిరీటాలను వితరణ చేసిన ఎమ్మెల్యే కోట్ల దంపతులు



**బేతంచెర్ల, ఏప్రిల్3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శంకరాపురం గ్రామంలో కొలువైన శ్రీ కోదండ రామస్వామి, శ్రీ సీతామహాలక్ష్మి, లక్ష్మణస్వామి, ఆంజనేయస్వాములకు డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి ఆయన సతీమణి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ గురువారం వెండి కిరీటాలను వితరణ చేశారు. ముందుగా అర్చకులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. పూజలు నిర్వహించిన అనంతరం కోట్ల దంపతులు తెచ్చిన వెండి కిరీటాలను కోదండరామస్వామి, సీతామహాలక్ష్మి, లక్ష్మణస్వామి, ఆంజనేయస్వాములకు అలంకరిచండం జరిగింది. అలాగే స్వామివార్లకు పట్టువస్త్రాలను కోట్ల దంపతులు అందజేశారు. ఆలయ కమిటీ పెద్దలు, గ్రామస్తులు ఎమ్మెల్యే కోట్ల దంపతు లకు నూతన వస్త్రాలను అందజేశారు. అలాగే మండ్లవాని పల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీ సుంకులా పరమేశ్వరి జంబులాపరమేశ్వరి ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి వారు హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. ముందుగా ఆయా గ్రామాల్లో గ్రామ పెద్దలు ఎమ్మెల్యే దంపతులకు ఘనస్వాగతం పలికారు. వారితోపాటు టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్నలక్ష్మి, సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, ఉన్నం చంద్ర శేఖర్, భీమేశ్వరరెడ్డి, ఆయా గ్రామాల నాయకులు హనుమంత రెడ్డి, శేఖర్, మహేష్, మధుసూదన్, నాయకులు పాల్గొన్నారు.

# మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి



**వెల్దుర్తి,ఏప్రిల్3,ప్రభాతవార్త :**

కర్నూలు నగర సమీపంలోని జిఆర్‌సి కన్వెన్షన్ హాల్‌లో గురువారం జరుగుతున్న శ్రీమతి కోట్ల మంజుల,కుడా మాజీ ఛైర్మెన్ కోట్ల హార్షవర్ధన్‌రెడ్డిల కుమార్తె వివాహ వేడుకలకు ఏపి మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూ వరులు శ్రేయ,వివేకానందను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో భాగంగా హెలిపాడ్ వద్ద మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి,రాష్ట్ర వైకాపా కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి పూలబోకెలు అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.పత్తికొండ నియోజకవర్గ స్థితిగతులపై వివరాలు ఆయన మాజీ ఎమ్మెల్యేతో తెలుసుకున్నారు.వెల్దుర్తి,తుగ్గలి ఎంపిపిల ఉప ఎన్నికల్లో వైకాపా కైవసం చేసుకోవడంపై అడిగి తెలుసుకున్నారు.వైకాపా నాయకు లకు, కార్యకర్తలకు అండగా ఉండాలని మాజీ ఎమ్మెల్యేకు మాజీ సిఎం సూచించారు.అనంతరం జిఆర్‌సి కన్వెన్షన్ హాల్‌కు మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి,కంగాటి వాసంతమ్మ,చెరుకులపాడు ప్రదీప్‌కుమార్‌రెడ్డి చేరుకొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైకాపా అధికార ప్రతినిధి దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,వెల్దుర్తి మండల వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం అక్రమాలపై దాడులు జరుగుతూనే ఉంటాయి



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:**

పిడిఎస్ బియ ్యం అక్రమాలపై దాడులు జరుగుతూనే ఉంటాయని జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్ అన్నారు. బియ్యం అక్రమ రవాణా అరికట్టడంలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా గురువారం నగరంలో రెండు రేషన్ షాపుల మీద దాడులు నిర్వహించి రెండు రేషన్‌షాపుల్లో ఉండాల్సిన బియ్యం కన్నా నిల్వ తక్కువగా ఉండడంతో నిత్యావసర సరుకుల చట్టం సెక్షన్ 6ఏ కింద కేసులు నమోదుచేయడం జరిగింది. నగరంలోని ఉజ్మకు చెందిన రేషన్ షాపు నం.53లో ఉండాల్సినదానికన్నా 3290 కేజీల బియ్యం, 604 కేజీల జొన్నలు తక్కువగా ఉండడంతో నిత్యావసర సరుకుల చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగింది. ఆర్టీసి బస్టాండ్ వెనుక గల రవికి చెందిన రేషన్‌షాపు నం.162లో ఉండాల్సిన దానికన్నా 1800 కేజీల బియ్యం, 286 ప్యాకెట్ల చక్కెర ఎక్కువగా ఉండడంతో అతనిపై కూడ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈదాడుల్లో నగర సహాయ పౌర సరఫరాల అధికారి రామాంజనేయరెడ్డి, ఫుడ్ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, విజిలెన్స్ డిపార్టుమెంట్ అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీచేసిన ఎన్‌ఎండి.ఫిరోజ్

**నంద్యాల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త ప్రతినిధి**

పేదప్రజలు ఆపదలో ఉంటే నేనున్నాను అని ఆదుకోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మంచిమనసుకు నిదర్శమని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండి.ఫిరోజ్ కొనియాడారు. గురువారం నంద్యాలలోని టిడిపి కార్యాలయం (రాజ్‌టాకీస్)నందు రూ.లక్ష విలువచేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన బాధితులకు అందజేశారు. పక్కీరికొత్తూరుకు రూ.25,000, చెన్నారెడ్డి రూ.53,333, కిషోర్‌కు రూ.23,400 విలువగల చెక్కులను పంపిణీ చేశారు. బాధిత కుటుంబ సభ్యులు రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు, మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్‌కు, ఎన్‌ఎండి.ఫిరోజ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.




# ప్రార్థన మందిరాల్లో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం - బీసీ రాజారెడ్డి

**- నా తల్లిదండ్రులు కీ.శే.బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు నిర్ణయం**

**- పట్టణంలోని మసీదుల, ఆలయాలు, చర్చిలకు రూ.60లక్షల నుండి రూ.65లక్షలు విలువచేసే మినరల్ వాటర్ ప్లాంట్స్ వితరణ**



**బనగానపల్లె, ఏప్రిల్3, ప్రభాతవార్త:**

పట్టణంలోని ఆయా ప్రార్థన మందిరాలకు వచ్చే భక్తుల దాహార్తి తీర్చడం కోసం ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో 48 పెద్ద, మధ్య, చిన్న ప్రార్థన మందిరాలు ఉన్నాయని ఆయా ప్రార్థన మందిరాలకు సంబంధించి కొంత మంది పెద్దలు తనను సంప్రదించి తాగునీటికి ఇబ్బందిగా ఉందని మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు నా తల్లి దండ్రులు కీ.శే.బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఉచితంగా కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు.పట్టణంలోని ఆయా మసీదులు, ఆలయాలు, చర్చిలల్లో రూ.60లక్షల నుండి రూ.65లక్షల విలువ చేసే మినరల్ వాటర్ ప్లాంట్స్ వితరణకు శ్రీకారం చుట్టామన్నారు. ఆయాప్రార్థన మందిరాలకు సంబంధించిన పెద్దలు తనను స ంప్రదిస్తే వాటిని పరిశీలించి అవసరమైన వారందరికి వరుస క్రమంలో కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణంలోని అన్ని ప్రధాన మసీదులకు, దేవాలయాలకు, చర్చిలకు మాత్రమే ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. 1500లీటర్ల కెపాసిటీతో గల ప్రీమియం క్వాలిటీ వాటర్ ప్లాంట్ తోపాటు 80లీటర్ల కెపాసిటీ గల బ్లూస్టార్ కంపెనీకి చెందిన కూలింగ్ వాటర్ మిషన్‌ను ఏర్పాటు చేస్తామ న్నారు. చిన్న ప్రార్థన మందిరాలకు 500లీటర్ల కెపాసిటీ గల మినరల్ వాటర్ ప్లాంట్ మాత్రమే ఏర్పాటు చేస్తామని తెలిపారు. మినరల్ వాటర్ ఏర్పాటుకు రేకుల షెడ్‌కాని, ఆర్‌సీసీ స్లాబ్ రూమ్‌గాని, ప్రార్థన మందిరాల వారే ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్లాంట్ లోపల 10 ఇంటు 10 అడుగులు ఉండాల న్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ కొరకు నీటి సౌకర్యం వారే కల్పించుకోవాలన్నారు. షెడ్ లోపల వైరింగ్, పైపుల ఫిట్టింగ్ తాము చేసి ఇస్తామన్నారు. ప్లాంట్ పై పూర్తి సర్వహక్కులు ప్రార్థన మందిరాల వారికే కలిగి ఉంటాయన్నారు. ప్లాంట్ నిర్వహణ ఇతరత్రా బాధ్యతలు వారే చూసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో బీసీ కాలనీ మాసుంబాషా ఖాద్రి మసీదు పేష్‌మామ్ ఇస్మాయిల్ మియా, మదర్‌థెరిస్సా చర్చి ఫాదర్ బాబురాజ్, ఆంజనేయస్వామి దేవస్థానం పూజారి పి.ఆనందప్రసాద్ శర్మలు పాల్గొన్నారు.

# జొన్నలకు ప్రభుత్వ కనీసమద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**- జాయింటు కలెక్టర్ విష్ణుచరణ్**

**నంద్యాల, ఏప్రిల్ 3, ప్రభాతవార్త ప్రతినిధి**



జొన్నలు–హైబ్రిడ్ రకం(సి43/మహేంద్రరకం) ప్రభుత్వం కనీస మద్దతు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు జిల్లా జాయింటు కలెక్టరు విష్ణుచరణ్ తెలిపారు. ప్రస్తుతం జొన్న కనీసమద్దతు ధర క్వింటాలుకు రూ.3,371కి రైతులు జొన్నలను పౌరసరఫరాల సంస్థ ద్వారా ప్రభుత్వ కనీస మద్దతు ధరకు విక్రయించాలన్నారు. ఈనెల 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఇచ్చిన సర్కులర్ ఆదేశాల ప్రకారం నంద్యాల జిల్లాలో పండించిన జొన్నలు అయిన హైబ్రిడ్ రకం (సి43, మహేంద్రరకం)జొన్నలను ప్రభుత్వ కనీస మద్దతు ధరకు రైతుసేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయుటకు ఆదేశాలు జారీ అయ్యాయన్నారు. రైతులందరు తమ సమీప రైతుసేవాల కేంద్రాల నందు ఈక్రాప్, ఈకెవైసితో పాటు త మ పేర్లను నమోదు చేయించుకున్న రైతులు మాత్రమే కొనుగోలుకు అర్హులన్నారు. జిల్లాలోని రైతులందరు పండించిన జొన్నలను ప్రభుత్వం నిర్ణయించిన ధర క్వింటాలకు రూ.3,371చొప్పున ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోలు జరపాలన్నారు. హమాలీలను రైతులే ఏర్పాటుచేసుకుంటే హమాలీ ఖర్చులను ప్రభుత్వమే అదనంగా ఇస్తుందన్నారు గోనెసంచులను, జొన్నలను రవాణా చేయుటకు రవాణా ఖర్చులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ భరిస్తుందన్నారు. కొనుగోలు చేసిన వెంటనే ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరమొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ అవుతుందన్నారు. జిల్లాలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జాయింటుకలెక్టర్ కోరుతున్నారు.

# వైద్య ఆరోగ్య సేవలు సద్వినియోగం చేసుకోండి..

**- సాయిరాం నర్సింగ్ హోంలో ఉచితంగా ఓపీలు..**

**- ఎంఎల్ఎ బీవి చేతుల మీదుగా డయాలసిస్ సేవలు ప్రారంభం..**

**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**



పట్టణంలోని వీవర్సు కాలనీలో స్వస్థ గ్రూప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాయిరాం నర్సింగ్ హోం లో రోగులకు ఉచితంగా ఓపీలు చూస్తున్నట్లు స్వస్థ గ్రూప్ డైరెక్టర్లు ముల్లా జహీర్, నరసింహాగౌడ్‌లు తెలిపారు.. ఎమ్మిగనూరు ఎంఎల్ఎ బీవీ జయనాగేశ్వరరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని అలాగేఈ నెల 13వ తేదిన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఈ సాయిరాం ఆసుపత్రిలో ఉచితంగా ఓపీలను చూస్తున్నట్లు డైరెక్టర్లు తెలిపారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో సాయిరాం ఆసుపత్రిని తిరిగి ప్రారంభించినట్లు చెప్పారు..అంతేకాక ఎంఎల్ఎ బీవీ జయనాగేశ్వరరెడ్డి జన్మదినమైన ఏప్రిల్ 6వ తేదిన ఆసుపత్రిలో డయాలసిస్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు..దీంతో కర్నూలు, ఆదోనికు వెళ్లే అవసరం ఉండదన్నారు.. ఇక ఈ సాయిరాం ఆసుపత్రిలో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా డయాలసిస్‌తో పాటుఇతర సేవలు పొందవచ్చన్నారు..

# భూ యజమానికి న్యాయం చేయడం కోసమే రీ-సర్వే..

**- దుద్దిలో సమగ్ర భూ రీ-సర్వేపై రైతులకు అవగాహన సభ..**

**- గ్రామ సభకు హాజరైన ఆదోని సబ్ కలెక్టర్ భరత్వాజ్‌మౌర్య..**




**కోసిగి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త**

ఆధునిక ప్రామాణిలకు అనుగుణంగా రికార్డులను ఆధునీకరిస్తూ, మెరుగైన నాణ్యతతో జిల్లాలోని ప్రతి భూ యజమానికి న్యాయం చేయడం కోసమే రీ-సర్వే నిర్వహించడం జరుగుతోందని ఆదోని సబ్ కలెక్టర్ భరత్వాజ్ మౌర్యా అన్నారు..కోసిగి మండలం దుద్ది గ్రామంఠ రీ-సర్వే పైలెట్ ప్రాజెక్టుగా రెండో విడతలో ఎంపికైన దుద్ది గ్రామంలో రీ-సరే ్వపై తహశీల్దార్ రుద్రగౌడ్ ఆధ్వర్యంలో రైతులతో గ్రామసభను నిర్వహించారు..దుద్ది, కొలమాన్‌పేట గ్రామాల సర్పంచ్‌లు వరలక్ష్మి, జయరాముడుల అధ్యక్షతన జరిగిన ఈ రీ-సర్వే గ్రామసభకు ఆదోని సబ్‌కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు..ముందుగా గ్రామంలో విఆర్‌వోల ఆధ్వర్యంలో రీ-సర్వేపై ర్యాలీని నిర్వహించి అవగాహన కల్పించారు..అనంతరం తహశీల్దార్ రుద్రగౌడ్ నేతృత్వంలో జరిగిన గ్రామ సభలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రీ-సర్వే అనేది పారదర్శకంగా జరుగుతుందని, ముఖ్యంగా భూ యజమాని సంతృప్తి కరంగా ఉండేలారీ-సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు..జరుగుతున్న ఈ రీ-సర్వేకు సంబంధించి దుద్ది పొలాలను 9 బ్లా ్లక్‌లుగా విభజించడం జరిగిందని, ఒక్కోబ్లాక్‌కు 300 ఎకరాల మేరకు రెవిన్యూ సిబ్బంది దా ్వరా రీ-సర్వేను చేపట్టడం జరుగుతుందన్నారు..రైతుల పొలాల్లో సర్వే జరిగే సమయంలో వారిసమక్షంలోనే ఈరీ-సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు.. ముందుగా ప్రభుత్వ భూమిని కొలిచిన తరువాత, గ్రామ కంఠం, బంజారా భూములనుకొలిచిన అనంతరం రైతులకు చెందిన పొలాలలను సర్వే చేయడం జరుగుతుందని తెలిపారు..ప్రతి భూమికి రీ-సర్వే బృందం వచ్చి భూ యజమానులహద్దులను రోవర్‌తో తీసుకుని భూ కమతం హద్దులను నిర్ణయించడం జరుగుతుందన్నారు..ముఖ్యంగా భూ సరిహద్దులలో సర్వే రాళ్లు లేకపోయినాఅక్షాంశాలు, రేఖాంశాలు ఆదారంగా భూ సరిహద్దు వివాదంలు పరిష్కారం అవుతాయని తెలిపారు.. ఇందు కోసం ప్రతి రైతు రీ-సర్వేను సహకరించిసర్వే బృందాల వెంట ఉండి రీ-సర్వేను చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో డివిజన్ సర్వే ఇన్స్‌పెక్టర్ వేణుసూర్య, రీ-సర్వే డిప్యూటితహాశీల్దార్ దేవనాథ్, మండల సర్వేయర్ శ్రీనివాసులు, విఆర్‌వోలు బసవరాజు, శ్రీనివాసులు, బలరామ్, రామాంజి నేయులు, మారెన్న, వీరేష్, ఆర్ఐ శ్రీరాములు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..




# గాలి ,వాన భీత్సం పరుగులు పెట్టిన ఎర్రబంగారంరైతులు

**: నేల కొరిగిన బియస్‌యన్‌ల్ బోర్డింగ్**

**: శిరువెల్లలో బారీ కుండ పోత వర్షం**





**నంద్యాల,ఏప్రిల్ 3,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా బుదవారముయ ఉదయం 9గంటలకే సూర్యభగవానుడు తన ప్రతాపము చూపించడముతో జనము ఉక్కిరి బాక్కిరి అయిన 11గంటలకు పరుగుల పెట్టి ఇళ్లకు చేరుకోగా వీదులన్ని నిర్మానుషం అయ్యాయి. సూర్యని ప్రతాపము సాయంత్రము 5గంటలకు వరకు తగ్గలేదు. అయితే ఉన్నటుండి సాయంత్రము 6గంటల సమయంలో అకాశము నల్లగా మారి బారీగా గాలి వాన రూములో సూర్యుని కమ్మాయి దీనితో జిల్లా వ్యాప్తతంగ తేలిక పాటి వర్షాలు కురిశాయి. గాలి వాన బీవత్స మునకు ఎర్రబంగారము పండించే రైతులు పరుగులు పెట్టారు. గత వారము క్రితము పడ్డకష్టాలు గుర్తుంచుకుని గాలి గాలి బీవత్స ము సృష్టించడముతో రైతులు తేరుకున్నారు. అతికష్టము మీద తమ మిర్చికుప్పలకు పట్టలు కపుకున్నారు. అయితే గాలి బీత్స వము చేసింది కాని పెద్దగా వర్షము పడక పడక పోవడముతో రైతులు ముందుగా పరుగులు పెట్టిన కూడా తర్వాత ఊపిరి పీల్చుకున్నారు. అయితే నంద్యాల పట్టణంలో గాలి వానకు బియస్‌యన్‌యల్ ఏర్పాటు చేసుకున్న బారీ కట్‌ఔట్ నేలకు ఒరిగింది. అయితే జిల్లా వ్యాప్తంగా తేలిక పాటి వర్షము కురిసిన ఒక్క శిరువెల్లలో మాత్రమే బారీ కుండ పోత వర్షము కురిసింది. రాత్రి 9గంటలకు వరకు వర్షము కురుస్తునే ఉంది.అయితే గురు,శుక్రవారాలు నంద్యాల జిల్లాకు బారీ వర్షము సూచన ఉందని వాతావరణ శాఖహెచ్చరికలు జారీ చేసింది.దీనితో మిర్చి రైతులు అప్రమత్తంగా ఉండాలని అదికారులు అదేశాలు జారీ చేశారు.

# శ్రీ చౌడేశ్వరిదేవిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని దంపతులు



**బనగానపల్లె, ఏప్రిల్3, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి బ్రహ్మోత్స వాల్లో సందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా కాటసాని దంపతులు ఆలయానికి చేరుకోగానే ఆలయ ఈవో జి.కామేశ్వరమ్మ ఆధ్వర్యంలో అర్చక బృందం ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కాటసాని దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గంలోని రైతులకు పంటలు సమృద్ధిగా పండడంతోపాటు ప్రజలు సుఖ సంతోషాలతో అషై ్టశ్వర్యాలతో తులతుగాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి, గ్రామ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల మెరిట్ లిస్ట్ ప్రభుత్వ వెబ్‌సైట్స్ నందు పొందుపరచడం జరిగింది

**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:**

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రభుత్వ జనరల్ ఆసుప త్రి మరియు ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలకు సంబంధించిన ఉద్యోగ ఖాళీలను భర్తీచేయుటకు 20-11-2023న జారీచేసిన నోటిఫికేషన్ నం.01/2023కి సంబంధించిన 11 కేటగిరిల అభ్యర్థుల ఫైనల్ మెరిట్ లిస్టులు మరియు సెలెక్షన్ లిస్టులు కర్నూలు జిల్లా కలెక్టర్ అమోదంతో కరూనలు మరియు నంద్యాల జిల్లాల ప్రభుత్వ వెబ్‌సైట్స్ హెచ్‌టిటిపిఎస్;//కర్నూలు.ఏపీ.జిఓవి.ఇన్, హెచ్‌టిటిపిఎస్; //నంద్యాల.ఏపీ.జిఓవి.ఇన్ మరియు కర్నూలు మెడికల్ కళాశాల వెబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్;//కర్నూలుమెడికల్‌కాలేజ్.ఏసీ.ఇన్‌లో అప్లోడ్‌చేయడమైంది ఎంపికైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు 2సెట్స్ నకలు సర్టిఫికెట్స్‌తో 9-04-2025 నుండి 11-04-2025 తేది వరకు ఉదయం 10.30 గంటలకు ప్రిన్సిపాల్ కర్నూలు మెడికల్ కళాశాల, కర్నూలు వారి కార్యాలయం నందు కౌన్సిలింగ్‌కు హాజరుకావాలని తెలియజేయడమైంది. అట్లు హాజరుకాని అభ్యర్థుల ఎంపిక రద్దుచేయబడును.